ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 05, ఆగస్టు 2026 16 పేజీలు



# గుట్టలను మింగేస్తున్న.. మట్టి మాఫియా

జేసీబీలతో తవ్వకాల
పట్టించుకోని అధికారులు

టేకులపల్లి, ప్రభాతవార్త
టేకులపల్లి మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అంజనాపాలెం

9వ పేజీలో...

# భారీ వర్షాల ఎఫెక్ట్

సింగరేణి బొగ్గు ఉత్పత్తికి బ్రేక్
కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల్లో ఓపెన్‌కాస్ట్ గనులు జలమయం
క్వారీల్లోని నీటిని బయటకు తోడేస్తున్న అధికారులు..
విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం లేకుండా యార్డ్ బొగ్గు రవాణా

**కొత్తగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం సింగరేణి బొగ్గు ఉత్పత్తిపై తీవ్రంగా పడింది. ముఖ్యంగా కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల పరిధిలోని ఓపెన్‌కాస్ట్ గనులు భారీగా వర్షపు నీటితో నిండిపోవడంతో బొగ్గు ఉత్పత్తి దాదాపు నిలిచిపోయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గనుల్లో తవ్వకాలు కొనసాగించడం సాధ్యం కాకపోవడంతో అధికారులు అత్యవసర చర్యలు చేపట్టారు.



భారీ సామర్థ్యం గల పంపులను వినియోగించి క్వారీల్లో చేరిన నీటిని బయటకు పంపించే పనులను యుద్ధ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు. నీటి మట్టం తగ్గిన వెంటనే ఉత్పత్తిని సాధారణ స్థితికి తీసుకురావాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

మరోవైపు రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా సింగరేణి యార్డుల్లో ఇప్పటికే నిల్వ ఉన్న బొగ్గును రైల్వే రేకులు, లారీల ద్వారా నిరంతరం రవాణా చేస్తున్నారు. వర్షాల ప్రభావంతో ఉత్పత్తి దెబ్బతిన్న ప్పటికీ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

వర్షాల తీవ్రత తగ్గిన తర్వాత గనుల్లో నీటిని పూర్తిగా తొలగించి, యంత్రాలను పునరుద్ధరించి పూర్తి స్థాయిలో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించేందుకు సింగరేణి యంత్రాంగం చర్యలు ముమ్మరం చేసింది.



కొణిజర్ల మండలంలో మద్యం అక్రమ విక్రయాలకు హద్దు అదుపు లేదు..!

వివరాలు 8లో..

# సిండికేట్ల దోపిడీ.. దందా..?

ఎక్సైజ్ శాఖ ఉన్నా లేనట్లేనా....?
పల్లెల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు...
ఎమ్మార్పీలకు మించి మద్యం అమ్మకాల దోపిడీ..
నోట్లతో అధికారుల నోళ్లు మూయిస్తున్నారంటూ ఆరోపణలు..
పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు...

**కొణిజర్ల ప్రభాతవార్త ఆగస్టు 4**
వడ్డించేవాడే మనవాడయితే చివరి బంతిలో కూర్చుం టేనేమనే చందంగా .కొణిజర్ల మండలంలో సిండికేట్ ముసుగులో అక్రమ మద్యం విక్రయాలకు హద్దు అదుపు లేకుండా పోయింది.. శిక్షించాల్సి న ఎక్సైజ్ శాఖ అధికారులే మద్యం మాఫియా కు అండదండలు పుష్కలంగా అందిస్తుంటే అవినీతి

# పుష్కరాల లక్ష్యంగా ఆలయ పనులు పూర్తి చేయాలి



16లో..

ప్రాచీనతకు భంగం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి
భక్తులకు మెరుగైన దర్శన, మౌలిక సదుపాయాలే ప్రభుత్వ లక్ష్యం
ఉత్తర ద్వార దర్శనం పనులు ముక్కోటి ఏకాదశి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అంకిత్ ఆదేశం

**భద్రాచలం, ఆగస్టు 4 (ప్రభాతవార్త):** వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో చేపడుతున్న పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి ఆలయంలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఉత్తర ద్వార దర్శనం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ముక్కోటి ఏకాదశి నాటికి వాటిని తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బంది, యంత్రాలను

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్

**బాధితుల ఫిర్యాదు పై**
**చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
**పరిసరాల పరిశుభ్రత పట్ల**
**సంతృప్తిసిపి సునీల్ దత్**

కారేపల్లి అగస్టు 4 ప్రభాతవార్త

బాధితుల ఫిర్యాదు పై తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సింగరేణి మండలంకారేపల్లి పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ కు నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. సెక్టర్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సిబ్బంది నడుచుకోవాలని సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ..



వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. రౌడీ షీటర్లపై దృష్టి పెట్టాలని, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. న్యాయం చేయాలని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు అతిపెద్ద బలమని, బాధితులకు అండగా నిలవడం ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యత అని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండే సేవల ద్వారానే పోలీసులపై నమ్మకం మరింత బలపడుతుందని వివరించారు. విధుల్లో నిర్లక్ష్యానికి ఎలాంటి తావు ఉండకూడదని హెచ్చరించారు. బాధితుల ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ సాగర్, ఎస్సై గోపి పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్పొరేటర్లు పని చేయాలి

**డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త:



ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా గా కార్పొరేటర్లు తమ డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లతో సమావేశం జరిగింది. కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం బుధవారం జరగనుండగా, కార్పొరేటర్లు ఏ విధంగా సమస్యలపై స్పందించేలా చూడాలో చర్చించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రజలు తమ మీద ఎన్నో ఆశలతో కార్పొరేటర్లుగా ఎన్నుకున్నారని, వారి ఆశలను వమ్ము చేయకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తిక్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నూకల రంగారావు, అధికార ప్రతినిధి, రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు రావి రాంబాబు, దుంపల రాజేష్, సీరపు సుగుణ, వేగినాటి భవిత, హోళీ శ్రీను, నూకల సరిత, బానోత్ బాలునాయక్, దంతె బోయిన నరేష్, డాక్టర్ స్వప్న, ఆకునూరి సుప్రియ, మహమూద్, కె.కె. శ్రీను, జల్లి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు

**45 మందికి సీఎం రిలీఫ్**
**చెక్కులు పంపిణీ వైరా ఎమ్మెల్యే**
**మాలోతు రాందాస్ నాయక్**

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 4:

రాష్ట్రంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన కొనసాగుతోందని, పేదలందరికీ సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగటం జరుగుతుందని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం 45 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను



కచ్చితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఆసరా పెన్షన్లు వంటి పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్లతో పాటు అర్హులైన పేదలకు కొత్తగా పెన్షన్లను కూడా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాభీష్టం మేరకే ప్రజా పాలన కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, నాయకులు అల్లాడి నరసింహారావు, మల్లెల నాగేశ్వరరావు, దుద్దుకూరు మధుసూదన్ రావు, రామిశెట్టి రాంబాబు, చౌడం నరసింహారావు, ఆర్కే నాయుడు, హలవత్ రఘు, మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, మంద బాబు, గుగులోతు రాందాస్, వేల్పుల నరసింహారావు, లచ్చు నాయక్, సర్పంచులు కొర్సా రమేష్, బానోతు కృష్ణ, ఉసికల వెంకటేశ్వర్లు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలతో ముంపునకు గురైన ప్రాంతాల పరిశీలన తక్షణ చర్యలకు ఆదేశాలు

పాల్వంచ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త:కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 5వ డివిజన్, కాంట్రాక్టర్స్ కాలనీలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, 5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షపు నీరు నిల్వ ఉండడానికి కారణమైన డ్రైన్లలోని అడ్డంకులను గుర్తించి, మున్సిపల్ సిబ్బందిని వెంటనే రంగంలోకి దింపి జేసీబీ సహాయంతో డ్రైన్లలోని చెత్త, మట్టి మరియు ఇతర అడ్డంకులను హుటాహుటిన తొలగించే చర్యలు చేపట్టారు. ముంపు నీరు త్వరగా బయటకు వెళ్లేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన అన్ని చర్యలను వేగంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ కె. సుజాత ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నూకల సరిత మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని, సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలు కూడా డ్రైన్లలో చెత్త వేయకుండా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



## జిల్లా ఉన్నతాధికారులను కలిసిన ఏరియా జీఎం

రుద్రంపూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్. వెంకట రమణ మంగళవారం జిల్లా ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగూడెం డీఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ని, ఆర్డీవో డి. మధుని వారి వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు.

## నూతన జీఎంకు ఏఐటీయూసీ అగ్ర నాయకత్వం శుభాకాంక్షలు

రుద్రంపూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణను గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌లు మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి-ఉత్పాదకత పెంపు, కార్మికుల సంక్షేమం అనే మూడు అంశాలను సమన్వయం చేస్తూ తమ సంఘం దశాబ్దాలుగా నిరంతర ఉద్యమాలు, పోరాటాలు, యాజమాన్యంతో నిర్మాణాత్మక చర్చల ద్వారా అనేక సమస్యలకు పరిష్కారాలు సాధించిందని తెలిపారు. కొత్తగూడెం ఏరియాను ఉత్పత్తి, ఉత్పాదకతలో అగ్రస్థానంలో నిలిపే సమర్థ అధికారిగా వెంకటరమణ రాణించాలని ఆకాంక్షించారు. అలాగే కార్మికుల సంక్షేమం, భద్రత, ఆరోగ్యం, సంక్షేమ పథకాల అమలుకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఏరియాలో కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయడం, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారంలో యాజమాన్యం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు సారయ్య, ముస్కే సమ్మయ్య, మడ్డి ఎల్లగౌడ్, వై.వి.రావు, కందికట్ల వీరభద్రయ్య, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, ఉపాధ్యక్షుడు కత్తర్ల రాములు, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బేరర్ సందబోయిన శ్రీనివాస్, పిట్ కార్యదర్శులు మధుకృష్ణ, కమల్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపును పారదర్శకంగా చేయాలి..

**తల్లాడ ఆగస్టు 4: ప్రభాత వార్త**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం ఇచ్చిన వాగ్దానం ప్రకారం వృద్ధాప్య వితంతు పెన్షన్లు వెంటనే పెంచాలని వ్యవసాయ కార్మికులకు, ఆటో కార్మికులకు ఇస్తానన్న పెన్షన్లు వెంటనే అమలు చేయాలని మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సివై పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఏనుకూరు తల్లాడ మండలాల సంయుక్త మండల కమిటీ సమావేశంలో ఎస్కే జానీ అధ్యక్షతన జరిగింది. పుల్లయ్య మాట్లాడుతూ జంతర్‌మంతర్ వద్ద ఉద్యమకారులపై విచక్షణారహితంగా చేసిన అమానుష కాండపై స్వతంత్ర న్యాయమూర్తుల బృందంతో విచారణ జరిపించాలని కోరారు. రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాల డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక



మంత్రిని నియమించకపోవడం విద్యా శాఖపై ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో బడులు మూసివేసారని విద్యాశాఖకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపును పారదర్శకంగా చేయాలని,పైరవీలకు తావివ్వరాదని, ఉద్యమకారులను ఏబీసీడీలుగా వర్గీకరరించి, వారికి ప్రభుత్వ పథకాలని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మిగిలిన పోడు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలని, గోదావరి జలాలను పాలేరు వరకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు పంటలకు మద్దతు ధరలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆగస్టు 11న సోమవారం , నాలుగు నల్ల చట్టాలను దొడ్డి దారిన అమలు చేయడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ,ఆగస్టు 15న ఆదివారం ఖమ్మం లో జిల్లా పరిషత్తు అంబేద్కర్ విగ్రహం నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామయ్య, ఎస్కే లాల్ మియా, ఎలదండి బాబు, పాశం అప్పారావు, డి శ్రీనివాసరావు, కొండే వెంకటేశ్వర్లు గడ్డం లింకులు ఎస్కే జానీ, గొడ్ల పుల్లమ్మ,డి రమణ పాల్గొన్నారు.

# 10 న జరుగు జైల్ భరోను జయప్రదం చేయండి

**తల్లాడ ఆగస్టు 4 : ప్రభాత వార్త**

ఆగస్టు 10వ తేదీన జాతీయ వ్యాప్తంగా జరుగు జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈరోజు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తల్లాడ మండలంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో సత్తెనపల్లి నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న జీవోలు వల్ల రైతులకు వ్యవసాయ కార్మికులకు మరియు కార్మికులకు ఉద్యోగులకు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని దేశంలో ఉన్న ప్రత్యేక కార్మికుడికి సంఘం కట్టుకొని విధంగా ఉన్న కార్మిక చట్టాలను రైతు చట్టాలను వ్యతిరేకిస్తూ తీసుకొస్తున్న నిర్ణయాలను జాతీయవ్యాప్తంగా ఉన్న రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం మరియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తితో అందరం కలిసి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాల వల్ల ప్రజలు



ఎటువంటి ఇబ్బందులకు గురవుతున్నారు అనేది వివరించారు ఇక్కడ మనం చేస్తున్న జైల్ భరో కార్యక్రమాలు ఢిల్లీలో వినిపించే విధంగా ఆగస్టు 10వ తేదీన రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు అయినాల రామలింగేశ్వర నల్లమోతు మోహన్ రావు చల్లా నాగేశ్వరావు షేక్ మస్తాన్ కృష్ణా రాంబాబు నరేష్ తదితరులు పాల్గొన్నారు

# చదువుల తల్లికి తల్లాడ పూర్వ విద్యార్థులు చేయూత



**తల్లాడ ఆగస్టు 4 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాల కష్టపడి చదివి త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన చదువుల తల్లి కంభంపాటి ఆదిత్య కు తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులైన 19 901991 బ్యాచ్ కు చెందిన సరికొండ అప్పలరాజు పఠాన్ రహీం చింతల కృష్ణయ్య లు తోటి మిత్రులు సహకారంతో వైరా మండలం కేజీ సిరిపురం జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన కంభంపాటి ఆదిత్య బాసర త్రిబుల్ ఐటీ సీటు సాధించి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తుండగా ఈ పూర్వ విద్యార్థులు ఆ చదువుల తల్లికి తమ వంతు సహాయంగా మిత్రుల నుండి 25000 సేకరించి కుటుంబ సభ్యులకు అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కారేపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త**

తనకున్న దానిలో శక్తి మేరకు సేవ చేయాలని దృక్పథంతో బాధితులకు అండగా నేనుంటున్నానని మైనారిటీ నాయకులు షేక్ గౌసుద్దీన్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి అంబేద్కర్ కాలనీకి చెందిన చిరుమల రాములు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి మంగళవారం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ కుటుంబ యజమాని మృతి చెందడంతో కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారని అన్నారు తన వంతు సహకారంగా కుటుంబానికి సహకారం అందిస్తున్నట్టు తెలిపారు. ఆపద సమయంలో తమను ఆదుకున్నందుకు మైనార్టీ నేతకు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు డొంకిన రవీందర్ గౌడ్ పాలిక వీర స్వామి కారేపల్లి మండలం బీసీ నాయకుడు పేరు వెంకటేశ్వర్లు యువ నాయకు చింతల సంపత్ ఎండి ఖలీలుల్లా ఖాన్ సోమందుల వెంకటేశ్వర్ బి ఆర్ ఎస్ మైనార్టీ యువ నాయకుడు షేక్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పట్టణ అధ్యక్షులు ప్రమాణ స్వీకారం

**వైరా టౌన్ ఆగస్టు 4 (ప్రభాతవార్త)**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల పట్టణ అధ్యక్షుల ప్రమాణ స్వీకారంచేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా మండల అధ్యక్షులుగా శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, కొనిజర్ల మండల అధ్యక్షులు సవల్ల నాగేశ్వరరావు, ఏన్కూరు మండల అధ్యక్షులు స్వర్ణ శిరీష,కారేపల్లి మండల అధ్యక్షులు తోటకూర రాంబాబులు ఎన్నికయ్యారు.

# ఆటో యూనియన్ సభ్యుల చేయూత

**కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

కామేపల్లి గ్రామానికి చెందిన ఆటో యూనియన్ కార్మికు డు మాలపోలు వెంకన్న అనారోగ్యంతో ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న యూనియన్ సభ్యులు మంగళవారం పరామర్శించారు. చికిత్స ఖర్చులకు ఆసరాగా రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రతినిధులు మొండ్రు పుల్లయ్య గురు స్వామి, కురం సుధాకర్, చిప్పలపల్లి పుల్లయ్య, కొర్ర పీక్లా, కన్నమాల వెంకన్న, దోమల బాలశౌరి, గడిదేసి గణేష్,ఎం.వీరస్వామి, ఆర్.వీరన్న, అమిరిబోయిన తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బిడ్డకు అమ్మ పాలే అమృతం

**కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

తల్లిపాలే బిడ్డలకు తొలి రక్షణ పోషణ అని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణీ ఏ.ప్రమీల అన్నారు. పండితాపురం రైతు వేదికలో మంగళవారం నిర్వహిం చిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సభలో ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు అమ్మ పాలు అమృ తం అని అన్నారు.బిడ్డలు పుట్టగానే ప్రతి అమ్మ అందించే మొదటి పౌష్టిక ఆహారం ముర్రు పాలేనని,ఆ పాలను పుట్టిన ప్రతి బిడ్డకు తాగించాలని కోరారు. బిడ్డలకు ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని తద్వారా వ్యాధి నిరోధక శక్తి, పెరుగుతుందని అన్నారు.బిడ్డలకు వయస్సు కు తగిన ఆహారం ఇవ్వడం తోపాటు రెండేళ్లపాటు తల్లిపాలను కొనసాగించడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని వివరించారు. ఈ సభలో కామేపల్లి ప్రాజెక్టు సిడిపిఓ కే.ఉమా ,మండల వైద్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, కొమ్మినేపల్లి సర్పంచ్ డి.అనురాధ, డి ఎం కోఆర్డినేటర్ సమ్రారీన్, కామేపల్లి ప్రాజెక్ట్ సూపర్వైజర్లు టీ. విజయలక్ష్మి, పీ.లక్ష్మి ,బి. వరలక్ష్మి, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొని సా మూహిక అన్నప్రాసనలు నిర్వహించారు.

# నేరాలు-దారుణాలు

## గంజాయి కేసులో ముగ్గురు వ్యక్తుల పై కేసు

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగష్టు 4.**

ఇంటి ఆవరణలో పెరిగిన గంజాయి మొక్కలను తొలగించకుండా పెంచుతూ వీడియో తీసి అన్నకు పంపించిన ఘటనలో ముగ్గురిపై ఖానాపురం హవేలీ పోలీసులు ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. వివరాలల్లోకి వెళ్ళితే.. తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి వేముల యశ్వంత్, కైకొండయ గూడెం నాకు చెందిన మహేష్ లు పట్టుపడగా పిండిప్రోలు గ్రామానికి చెందిన వ్యక్తి బాసిపంగు.గోపి పారిపోయాడు ఇతని పై గాలింపు చర్యలు చేపట్టారు.యశ్వంత్ , మహేష్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అర్బన్ పోలీస్ మొదటి ఎస్ఐ డి. శ్రావణ్ కుమార్ తెలిపారు. మహేష్ ఇంట్లో పడిన గంజాయి గింజల నుంచి పెరిగిన మొక్కలను అలాగే ఉంచి వీడియో తీసి అన్నకు పంపించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అతని ద్వారా మరికొందరిని సంప్రదించిన పోలీసులు గంజాయి లభ్యతపై ఆరా తీయగా, 10 గ్రాముల గంజాయి తెచ్చేందుకు ప్రయత్నించినట్లు గుర్తించి చర్యలు చేపట్టారు.

## పురుగుమందు సేవించి యువతి ఆత్మహత్య

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన పూనెం సంధ్య (18) అనే వివాహిత యువతి పురుగుమందు సేవించి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలు తన భర్త సాయితో కలిసి గత కొన్ని నెలల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కన్నయ్యగూడెం గ్రామ సమీపంలోని గట్టుగూడెం గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై దుమ్ముగూడెం మండలం భీమవరానికి వచ్చింది. తిరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గట్టుగూడెంకు వెళ్తుండగా గంగారం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త సాయి మృతి చెందాడు. సంధ్య కాలుకు గాయమైంది అప్పటినుండి భీమవరంలో తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఈ క్రమంలో జూలై 27వ తేదీన మనస్థాపానికి గురై పురుగుమందు సేవించింది. దీంతో అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడనుండి వరంగల్ ఎంజీఎంకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎలుగుబంటి హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**తల్లాడ ఆగస్టు 4 ప్రభాత్ వార్త**

అడవిలో ఎలుగుబంటి నీ హతమార్చి పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను అటవీ శాఖ అధికారులు మంగళవారం అరెస్ట్ చేసి సత్తుపల్లి కోర్టులో హాజరు పరచగా వారిని రిమాండ్కు తరలించినట్లు అటవీశాఖ రేంజ్ అధికారి ఉమా వెల్లడించారు ఇటీవల లోకార సమీపంలోని విద్యుత్ తీగల ద్వారా ఎలుగుబంటిని హతమార్చి న నిందితులు ఫరారు కాగా వారిని చాకచౌక్యంగా పట్టుకొని న్యాయస్థానం ముందు హాజరుపరచగా న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా జైలుకు తరలించడం జరిగిందన్నారు రేంజర్ మాత్రం ఏ విధంగా చాకచౌక్యంగా పట్టుకున్నా మాత్రం వివరాలు వెల్లడించలేదు అటవీ నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించబమని అడవి జంతువులను వేటాడితే వన్యప్రాణుల సంరక్షణ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి సురేష్ కుమార్ రమేష్ నక్క రమేష్ ఆజాం అలీ టి కృష్ణ అంజాద్ బాషా నాగరాజు తెనాలి శ్రీను పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**తల్లాడ ఆగస్టు 4 :ప్రభాతవార్త**



మల్లవరం గ్రామంలో నీ నాలుగో అంగ న్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్స వాలం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ పాల్గొని పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం చేశారు గర్భిణీ మహిళలకు బాలింతలకు పరిష్కాహారం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం యశోద ఏసి డిపిఓ పద్మావతి సూపర్వైజర్ అనిత పంచాయతీ కార్యదర్శి ఎస్కె సిద్ధిక్ మియా అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు




## వసుధ ఫౌండేషన్ సేవలు శ్లాఘనీయం

### డీఎస్పీ అరుణ్ కుమార్

భద్రాచలం, ఆగస్టు 4( ప్రభాతవార్త ):




ఏజెన్సీ ప్రాంతంలో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు శ్లాఘనీయమని భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ అన్నారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న భద్రాచలానికి చెందిన ఎం. విజయ్ వైద్య చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ రూ.10 వేల ఆర్థికసాయం అందించింది.విజయ్ కుటుంబ సభ్యుల విజ్ఞప్తిపై వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకటరామరాజు స్పందించి, ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజుకు ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఈ మేరకు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ చేతుల మీదుగా రూ.10 వేల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేదలకు విద్య, వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. సమాజంలోని దాతలు, సేవా సంస్థలు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మరింత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

### బోధన నాణ్యత,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త,ఆగస్టు 4:

జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో)వాసంతి మంగళవారం బూర్గంపహాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి బోధనాభ్యసన విధానాలు, పాఠశాల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. తరగతి గదులను సందర్శించిన డీఈవో ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించడంతో పాటు విద్యార్థుల నోటు పుస్తకాలను తనిఖీచేసి వారి అభ్యసన సామర్థ్యాలను అంచనా వేశారు. డిజిటల్ తరగతి గదులు,పాఠశాలలోని మౌలిక వసతులు, రికార్డులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను పరిశీలించి పలు సూచనలు చేశారు.విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బోధనాభ్యసన పద్ధతులను మరింత మెరుగుపరచి విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యాలను పెంపొందించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. నాణ్యమైన బోధన ద్వారా పాఠశాలకు ఉత్తమ ఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థుల క్రీడా కార్యకలాపాలు, స్పోర్ట్స్ రూమ్‌ను పరిశీలించిన డీఈవో, ప్రతి రోజు హెల్త్ ఎడ్యుకేషన్ తరగతులు నిర్వహించాలని పీఈటీకి ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారి యదు సింహరాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

### -కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

### -సిఐటియు జిల్లా కోశాధికారిజి పద్మ పిలుపు

దుమ్ముగూడెం,ఆగస్టు 4 (ప్రభాతవార్త):

క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగష్టు 10వ తేదీన దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పద్మ ఆశాలకు పిలుపునిచ్చారు. గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పర్ణశాల, దుమ్ముగూడెం, నరసాపురం మెడికల్ ఆఫీసర్లకు ఆగస్టు పదిన జరిగే జై భరో కార్యక్రమంలో ఆశలందరూ పాల్గొంటున్నారని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జి పద్మ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వంపై స్వాతంత్ర కోసం పోరాడుదాం లేదా చావుకైనా సిద్ధం కావాలని క్విట్ ఇండియా ఉద్యమం ఇచ్చిన పిలుపునందుకుని ప్రజలందరూ నిర్వహించిన పోరాటం వల్ల స్వాతంత్ర సాధించుకున్నామని క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలపై కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజా సంపదను దోచుకుంటున్న మోడీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థల ప్రయోజనం కోసం 29 కార్మిక చట్టాలను మార్చి నాలుగు కోడ్లను విధించిందని కార్మిక చట్టాలను మార్చడం వల్ల ఎనిమిది గంటల పని హక్కు ఉద్యోగ భద్రత కనీస వేతన చట్టం సంఘం పెట్టుకునే హక్కులను హరిస్తుందని విమర్శించారు ప్రజల ఓట్లతో గెలిచి కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం విధానాలపై సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు క్విట్ ఇండియా స్ఫూర్తితో 29 కార్మిక చట్టాలు అమలు చేయాలని లేబర్ కోడ్లు రద్దు చేయాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని చట్టబద్ధ సౌకర్యాలు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం పై ఆశా కార్మికులు ఐక్యంగా పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ మండల అధ్యక్షు కార్యదర్శి కోశాధికారి నర్సు శిరోమణి, భాగ్య, సుజాత, చిన్నక్క, లక్ష్మి, జానకి, సరస్వతి, కమల, సుభద్ర, రేణుకా తదితరులు పాల్గొన్నారు.



## నర్సాపురం పాఠశాలలో సోషల్ ఆడిట్

దుమ్ముగూడెం,ఆగస్టు 4 (ప్రభాతవార్త):



దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలోని సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని ఆడిటర్ తాటి హరీష్ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఉపాధ్యాయుల సహకారంతో సోషల్ ఆడిట్ కార్యక్రమం జరిగింది. పాఠశాలలో ఉన్న మౌళిక వసతులు వాటి నిర్వహణ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను పరిశీలించారు పాఠశాలలోని రిజిస్టర్లు లైబ్రరీ సైన్స్ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబ్ ఐ ఎఫ్ పి ప్యానల్స్ నిర్వహణ తరగతి గదుల నిర్వహణ లను పరిశీలించారు పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న సైన్స్ ల్యాబ్ కళాశాలలో ల్యాబ్లకు మించిన ఏర్పాట్లు వసతులు చూసి సోషల్ ఆడిట్ టీం ఉపాధ్యాయులను అభినందించారు ఎన్జీవో సహకారంతో కంప్యూటర్లను పాఠశాల స్థాయిలో నిర్వహించడం పట్ల అభినందన తెలిపారు సాధ్యమైనంత త్వరలో లైబ్రరీకి కావలసిన పుస్తకాలన్నీ రానున్నట్లు వారు సిబ్బందికి తెలిపారు. అనంతరం తల్లిదండ్రులతో పాఠశాల ఉపాధ్యాయులతోనూ మరియు విద్యార్థులతోనూ విడివిడిగా సమావేశమై పాఠశాల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను బృందం సూచించింది. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10 జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -సీఐటీయూ మండల కన్వీనర్ పాండవుల రామనాథం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త, ఆగస్టు 4:

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 10న నిర్వహించనున్న దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పాండవుల రామనాథం పిలుపునిచ్చారు. ఈ మేరకు బూర్గంపహాడ్ మండలంలోని ఎంపీ బంజర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్‌కు ఆశా వర్కర్లతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయడం, ఉద్యోగ భద్రత కల్పించడం, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.



# వర్షాభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### -ఏఐయుకెఎస్ వినతి పత్రం సమర్పణ

దుమ్ముగూడెం, ఆగస్టు 4 (ప్రభాతవార్త):

ప్రభుత్వాలు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏఐయుకె ఎస్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం డిప్యూటీ తాసిల్దార్‌కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి దానరి సాయన్న, మిడియం ముద్దరాజు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వర్షాలు సజావుగా సకాలంలో ఉంటాయన్న వాతావరణ నిపుణులు మాటలతో ప్రజలంతా వ్యవసాయ సాగుకు సిద్ధపడ్డారని విత్తనాలు వేశారని అక్కడక్కడ చిరుజల్లులు తప్ప భారీ వర్షా లేక రైతాంగం అంతా తీవ్ర నష్టపోయారని మొలకెత్తగా ఎండిపోయే దశలో తీవ్ర విషాదంలో రైతంగం ఉన్నదని ఇట్టి పరిస్థితుల్లో వర్షాభావంతో నష్టపోయిన రైతాంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు ప్రత్యామ్నాయ పంటలను సాగుకు ఉపయోగపడే స్వల్ప కాలిక పంట విత్తనాలు ఉచితంగా సకాలంలో క్షేత్రస్థాయిలో అందించాలని రైతుల రుణాలు పూర్తిగా రద్దు చేసి ఒకేసారి రుణమాఫీ చేయాలని కొత్తగా వడ్డీ లేని పంట రుణాలు ఇవ్వాలని పంట బీమా అమలు చేయాలని పశుగ్రాసం మంచినీటి సరఫరా గ్రామాలకు సమకూర్చాలని ఎండిపోతున్న పంటలకు ప్రాజెక్టు లోపాలు సరిచేసి తక్షణమే సాగునీరు అందించాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు రాష్ట్రంలో జిల్లాలో వర్ష భావ పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తుందని ఎల్‌నినో వలన ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక పోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని ప్రాజెక్టులు కుంటలు చెరువులోకి నీరు చేరని పరిస్థితి ఉంది దీంతో సాగు పనులు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడిందని ఇట్టి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వము అన్ని విధాల ఆదుకోవాలని వారు అన్నారు వ్యవసాయ కూలీలకు కూడా 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజుకి 700 రూపాయలు చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు వ్యవసాయ కూలీలకు నెలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 7500 జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.






## కేటీఆర్,పువ్వాడ అజయ్ కుమార్‌పై

# దూషణలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ యూత్ విభాగం ఫిర్యాదు**

**ఖమ్మం అర్బన్, ఆగను 4(ప్రభాతవార్త)**

మాజీ మంత్రులు కేటీఆర్,పువ్వాడ అజయ్ కుమార్ పై సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత దూషణలు, అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ వారి వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా పోస్టులు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ యూత్ విభాగం ఆధ్వర్యంలో నేడు ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్లో మంగళవారం అధికారికంగా ఫిర్యాదు చేశారు.ప్రజా జీవితంలో ఉన్న నాయకులపై



వ్యక్తిగత దూషణలు చేయడం, అసత్య ప్రచారం చేయడం, సోషల్ మీడియాను దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి అసభ్యకర, అవమానకర పోస్టులు చేసి సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టకుండా ఉండేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పోలీసు అధికారులకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మోరంపూడి సాయి కృష్ణ,విజేత, హుస్సేన్, సన్నే, మునాఫ్, చోటు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్సీపురం టూ నల్లబండబోడు లింక్ రోడ్

**రూ.2 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం**

**గిరిజన గ్రామాల రాకపోకలకు సౌకర్యం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 4:**



ప్రధానమైన మారుమూల గిరిజన గ్రామాలను కలుపుతూ ఉండే రామచంద్రపురం టూ నల్లబండబోడు లింక్ రోడ్ కు ఎట్టకేలకు మోక్షం లభించింది. రామచంద్రాపురం, అనంతారం, నల్లబండబోడు గ్రామాల ప్రజలు తమ అవసరాల కోసం ఈ ప్రాంత రహదారిపై నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. నూతనంగా లింక్ రోడ్డు నిర్మాణం కారణంగా గిరిజన గ్రామాల ప్రజలకు దూరం తగ్గటంతో పాటు సౌకర్యవంతంగా మారనుంది. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) భద్రాచలం ద్వారా ప్రత్యేక నిధులు 1.2 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడంతో అస్తవ్యస్తంగా ఉన్న లింకు రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఐటీడీఏ ఇంజనీర్ యశ్వంత్ పర్యవేక్షణలో గత పది రోజులుగా లింక్ రోడ్డు మార్జిన్ గుర్తిస్తూ, గ్రావెల్ తోలకాల పనులు చేపడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా లింక్ రోడ్డును అభివృద్ధి చేయాలని ఆ ప్రాంత గిరిజనులు ప్రజాప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. వర్షాకాలంలో ఈ లింకు రోడ్డుపై నడక కూడా పెద్ద సమస్యగా మారుతుంది. ఈ రహదారి ప్రాంతంలో వ్యవసా య భూములు ఎక్కువగా ఉండటంతో రైతులు, రైతు కూలీలు వ్యవసా య సీజన్ మొత్తం రాకపోకలు సాగిస్తుంటారు. తరాల నుంచి అస్తవ్య స్తంగా ఉన్న లింక్ రోడ్డుని తారు రోడ్డుగా అభివృద్ధి చేస్తూ, పనులు ముమ్మరంగా జరుగుతుండడంతో ఆ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు

## ప్రజల భాగస్వామ్యంతో ముందడుగు

**ఎస్సై మధు ప్రసాద్ పిలుపుతో విరాళాల వెల్లువ**

**ములకలపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



గ్రామంలో నేరాలను అరికట్టడంతో పాటు దొంగత నాలు, అవాంఛనీయ ఘటనలను నివారించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు అవసరంపై చర్చించారు.సీసీ కెమెరాల నిఘా ద్వారా నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, గ్రామ భద్రత కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై మధు ప్రసాద్ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. గ్రామాన్ని సురక్షి తంగా ఉంచడం ప్రజలందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఎస్సై పిలుపుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు విశేష స్పందన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మధు ప్రసాద్ స్వయంగా రూ.3,000 విరాళం అందించగా, సర్పంచ్ కల్లూరి కిషోర్ రూ.5,000, పంచాయతీ కార్యదర్శి రూ.2,000, వార్డు సభ్యుడు కారం బాలరాజు రూ.1,000, గ్రామస్తుడు తాటి రాము రూ.1,000 చొప్పున విరాళాలు ప్రకటించారు.మరికొందరు గ్రామస్తులు కూడా తమకు తోచిన మేర విరాళాలు అందిస్తామని ముందుకు రావడం విశేషంగా నిలిచింది. గ్రామ భద్రత కోసం ప్రజలంతా ఏకతాటిపైకి రావడం అభినందనీయమని పంచాయతీ కార్యదర్శి బన్సీలాల్, ఎస్సై మధు ప్రసాద్ తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సంపూర్ణ సహకారం అందించాలని వారు కోరారు

## హెచ్‌పివి వ్యాక్సిన్‌ను విధిగా వేయించుకోవాలి

**-బ్యాంక్ కాలనీ శ్రీచైతన్య బ్రాంచి పాఠశాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన వైద్యధికారి**

**ఖమ్మం వైద్యవిభాగం, ఆగస్టు 4(ప్రభాతవార్త):**



క్యాన్సర్ వ్యాధి నివారణ కోసం బాలికలకు ఇస్తున్న హెచ్పీవీ వ్యాక్సిన్‌ను విధిగా ప్రతి ఒక్కరూ వేయించుకోవాలని యూపీహెచ్సీ వెంకటేశ్వర్‌నగర్ వైద్యాధికారి డాక్టర్ ఐ దేవిశ్రీ కోరారు.మంగళవారం బ్యాంక్ కాలనీ బ్రాంచ్ శ్రీచైతన్య పాఠశాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ఐ దేవిశ్రీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 15 ఏళ్ల ఆడపిల్లలకు ఉచితంగా వ్యాక్సిన్ వేశారు.గర్భశయ క్యాన్సర్ వ్యాధిని నివారించే లక్ష్యంతో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను 14 ఏళ్ళు నిండిన ప్రతీ బాలికకు వేస్తున్నట్టు వెల్లడించారు. దీనిపై కొంతమంది అపోహలు వ్యక్తం చేస్తున్నట్టు చేదుప్రభావాలు ఉండవని పేర్కొంన్నారు. అర్హులైన ప్రతీ బాలికకు వ్యాక్సిన్ అందజేయాలని ప్రభుత్వ అధికారులు ఇచ్చిన నిర్దేశిత లక్ష్యాన్ని అధిగామించేందుకు చర్యలు తీసుకుంటునా్నమన్నారు. ఇందుకోసం తాము అన్ని పాఠశాలల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీనికిపాఠశాలల యాజమాన్యాలు, తల్లి, దండ్రులు బాధ్యత తీసుకోవాలని ప్రతిఒక్కరూ సహకరించి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషిచేయాలని కోరారు. అనంతరం డాక్టర్ విద్యార్థులకు, పాఠశాల సిబ్బంది, పిల్లల కుటుంబసభ్యులకు ఈ వ్యాక్సిన్ కార్యక్రమంపైన అవగాహన కల్పించారు. డాక్టర్ దేవిశ్రీ తోపాటు సూపర్ వైజర్ జడ్ ఎస్ జయపాల్, పాఠశాల ప్రిన్సిపల్ అర్ నివేదిత, కోఆర్డినేటర్ వై మమత, ఏఎన్ఎంలు బి సంధ్య,రోహిణి,ఆశకార్యకర్త స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న యాజమాన్యంపై కేసు నమోదు

**-ఇన్స్పెక్టర్ బాలకృష్ణ**

**ఖమ్మం క్రైమ్,ఆగస్టు 4 (ప్రభాతవార్త):**

ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్స్‌లో ప్రదర్శన చెల్లుబాటు అయ్యే ఎలాంటి అనుమతి లేకుండా "ఎస్.కె. ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్" పేరుతో ప్రదర్శనను నిర్వహిస్తున్న నిర్వాహకుడు గరిమెల్ల జానకి రామయ్యపై కేసు నమోదు చేసినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.సెక్టార్ డ్యూటీ పెట్రోలింగ్ చేస్తున్న ఎస్ఐ పి.వెంకటేష్‌కు అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు పెవిలియన్ గ్రౌండ్‌లో గరిమెల్ల జానకి రామయ్య అనే వ్యక్తి, సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉందని తప్పుడు ప్రచారం చేస్తూ.."ఎస్.కె. ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్" పేరుతో ఒక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు గుర్తించి కేసు నమోదుచేసి, ప్రదర్శన నిలిపివేసినట్లు తెలిపారు.

## అంతర్జాతీయ కరాటేలో మిధున్‌రాజ్ పాల్గొని విశేష ప్రతిభ

**పాల్వంచ, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

అంతర్జాతీయకరాటే, టేక్వాండో, కుంగ్ఫూ ఛాంపియన్‌షిప్ 2026 ఆగస్టు 1న హైదరాబాద్ ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో పాల్వంచ మేరీ టేక్వాండో అసోసియేషన్‌కు చెంది నకోచ్ జెమరియమ్మ, జె. రాము, విద్యార్థి ఎంమిధున్ రాజ్ పాల్గొని విశే షప్రతి భకనబరిచారు. పోటీలలో అద్భుత ప్రదర్శనతో రెండు బంగారు పతకాలను సాధించి అసోసియేషన్‌కు గర్వకారణంగా నిలిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీనటుడు సుమన్ తల్వార్ హాజరై విజేతలను అభినందించారు. ముఖ్య నిర్వాహకుడు ఎం.కన్నన్ గౌడ్ క్రీడాకారులను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రోత్సా హం ప్రేర ణమంది స్ఫూర్తి క్రీడాకారులకు మరింత ఉత్సాహాన్ని కలిగించాయి. ఈవిజయంతో పాల్వంచ మేరీ టేక్వాండో అసోసియేషన్ ప్రాంతానికి మంచి పేరు తీసుకువచ్చింది.

# గ్రామాభివృద్ధిపై దృష్టి.. ప్రజాపాలన గ్రామసభలో కీలక నిర్ణయాలు

**సంక్షేమ పథకాలపై అవగాహన..**

**ప్రజా సమస్యలపై అధికారుల హామీ**

**ములకలపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామ పంచాయతీలో మంగళవారం ఖిప్రజాపాలన-ప్రగతి ప్రణాళికఖి కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ కల్లూరి కిషోర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన గ్రామస్తులకు పిలుపునిచ్చారు.సర్పంచ్ కల్లూరి కిషోర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, చేపల చెరువులు, పశువుల షెడ్లు తదితర సంక్షేమ పథకాల కోసం అర్హులైన



లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు బురద కలిసిన నీరు సరఫరా అవుతోందని, స్వచ్ఛమైన తాగునీరు అందించాలని కోరారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్‌లో గిరిజన రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏఈఓ రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేస్తామని అధికారులు తెలిపారు. మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లడం, దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టడం, ప్రమాదకరంగా ఉన్న పాత విద్యుత్ స్తంభాలను మార్చడం, వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయడం, స్మశానవాటికకు వెళ్లే మార్గంలో ఉన్న అడ్డంకులను తొలగించాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బన్సీలాల్, ఎస్సై మధు ప్రసాద్, ఏఈఓ రమేష్‌బాబు, ఫారెస్ట్ బీట్ అధికారి మేడ రవికుమార్ , అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ, ఆశా వర్కర్ కుంజా రాజేశ్వరి, గ్రామ దీపిక కుంజా నాగమణి, వార్డు సభ్యులు కారం బాలరాజు, పొడియం వీరనాగు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# సింగరేణి ఎస్‌పీసీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ ప్రారంభం

**కొత్తగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
కొత్తగూడెంలోని సింగరేణి కార్పొరేట్ ఎస్‌పీసీ ట్రైనింగ్ సెంటర్‌లో సెక్యూరిటీ గార్డుల కోసం నాలుగు రోజుల 57వ విడత ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆగస్టు 4 నుంచి 7 వరకు జరిగే ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏరియా సెక్యూరిటీ అధికారి, ట్రైనింగ్ అధికారి ఎం.డి. జాకీర్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెక్యూరిటీ సిబ్బందికి క్రమశిక్షణతో పాటు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. శిక్షణలో ట్రాఫిక్ చట్టాలు, రెగ్యులేటరీ, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మ్యాన్ విధులు, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై నిపుణులు శిక్షణ అందిస్తారని తెలిపారు. ఈ శిక్షణతో మెయిన్ గేట్లు, చెక్‌పోస్టుల వద్ద రద్దీని సమర్థంగా నియంత్రించి ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఎస్‌&పీసీ విభాగం మరింత బలోపేతం అయ్యేలా యాజమాన్యం అన్ని విధాలుగా సహకరిస్తుందని, సింగరేణి ఆస్తుల పరిరక్షణతో పాటు సమాజ సేవలోనూ సిబ్బంది ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్ కె. రాజనర్సు, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



# 36వ రోజుకు చేరిన ఆందోళన

**పాల్వంచ, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని ఏహెచ్‌పీ, సీహెచ్‌పీ విభాగాల ప్రైవేటీకరణ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కేటీపీఎస్‌లో ఉద్యోగుల ఆందోళన 36వ రోజుకు చేరుకుంది. మంగళవారం కురిసిన వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గొడుగులతో అంబేద్కర్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున ఉద్యోగులు, ఇంజనీర్లు, కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రైవేటీకరణ వల్ల ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల సామర్థ్యం, భద్రత దెబ్బతినడంతో పాటు ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడే ప్రమాదం ఉందని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను బలోపేతం చేయాలని, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఈజేఏసీ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ ఎస్.కె. యస్మీన్‌తో పాటు ఉమామహేశ్వరరావు, బ్రహ్మాజీ, మడకం శ్రీనివాసరావు, రాజేష్, తిరుపతి, అఖిల్, మహేష్, రఘువీర్, దోలి శ్రీనివాసరావు, రాధాకృష్ణ, కేశబోయిన కోటేశ్వరరావు, వెంపటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, సయ్యద్, చంద్ర శేఖర్, ప్రకాష్, పావని, లక్ష్మి ప్రియ, రిజ్వానా, వాహిని తదితరులు పాల్గొన్నారు. నిరసన కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలకు ఆగస్టు 7 వరకు గడువు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం డిగ్రీ ప్రవేశాలకు ఆగస్టు 7 చివరి తేదీగా నిర్ణయించినట్లు శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ, ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు డిప్లొమా, ఐటీఐ, ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన వారు కూడా ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ రెండో, మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ఆగస్టు 7లోపు తమ ఫీజులను చెల్లించాలని కోరారు. ప్రవేశాలు, ఫీజుల చెల్లింపుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు.

# బిఎంఎస్ పోరాట ఫలితమే

## పీకే ఓసి టు డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కింది

**కొత్తగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



మణుగూరు పీకే ఓసి 2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం బిఎంఎస్ చేపట్టిన నిరంతర పోరాట ఫలితమేనని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ( ఏబికేఎంఎస్ బిఎంఎస్) కార్యదర్శి పి. మాధవ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి హెడ్‌ఆఫీస్ ఎదుట కార్మికులతో కలిసి బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించేలా కేంద్ర స్థాయిలో కృషి చేసిన బి ఎం ఎస్ జాతీయ నాయకుడు కే. లక్ష్మారెడ్డి, అలాగే కీలక పాత్ర పోషించిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. 180 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు, 25 ఏళ్ల పాటు ఉత్పత్తి, 2,000 మందికి ఉపాధి, రూ.43 వేల కోట్లకు పైగా ఆదాయం సమకూరే ఈ ప్రాజెక్టు సింగరేణి భవిష్యత్‌కు ఎంతో కీలకమని ఆయన అన్నారు. వరుసగా మూడు కీలక కోల్ బ్లాక్‌లు సింగరేణికి దక్కడంతో సంస్థ ఆర్థిక బలోపేతం, ఉద్యోగ భద్రత, తెలంగాణ ఇంధన రంగానికి మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు.

# వర్షాభావ పరిస్థితుల్లో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## ఐక్య రైతు సంఘం నాయకులు డిమాండ్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 4:**
తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా ఆదుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్ చేసింది. రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐయూకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో వర్షాలు సకాలంలో, సజావుగా కురుస్తాయంటూ వాతావరణ నిపుణులు ఇచ్చిన అంచనాలు, ప్రభుత్వ ప్రకటనలు నమ్మి రైతులు ఎంతో ఆశతో సాగు పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అయితే ఆచరణలో అక్కడక్కడా స్వల్ప జల్లులు పడటం మినహా వర్షాలు ముఖం చాటేశాయని, భానుడి ప్రతాపానికి, ఎండ తీవ్రతకు వేసిన పంటలన్నీ కళ్లముందే ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.



# ఎరువుల బుకింగ్ యాప్‌లతో రైతులకు ఇబ్బందులు

## జనసేన మండల అధ్యక్షుడు ఉసికల రమేష్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 4:**



ఎరువుల బుకింగ్ యాప్ లతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఎరువుల బుకింగ్ యాప్ విధానాన్ని వెంటనే నిలిపివేయాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఉసికల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎరువుల బుకింగ్ ప్రక్రియ రైతులను తీవ్ర గందరగోళానికి గురిచేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది రైతులకు స్మార్ట్‌ఫోన్‌లు లేకపోవడం, ఉన్నవారికి కూడా యాప్‌ల వినియోగంపై పూర్తి అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రైతులు చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కాదని వ్యవసాయం అనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. ఎరువులు కొనుగోలు చేయడానికి యాప్‌లు, ఆన్‌లైన్ బుకింగ్‌ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదన్నారు. రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకొని వారికి అన్ని రకాల ఎరువులు సులభంగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల దుకాణాల ద్వారా నేరుగా ఎరువులను పంపిణీ చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# భద్రాద్రి జిల్లాలో ప్రతి ఎకరాకు సీతారామ జలాలు అందించాలి

**ధరల పెరుగుదల, కార్మిక చట్టాలపై దాడిని ప్రతిఘటిద్దాం**

**పెండింగులో ఉన్న పోడు భూములకు పట్టాలిచ్చి ఆదుకోవాలి**

**ఆగస్టు 6 నుంచి ప్రజాచైతన్య యాత్రలు**

**మీడియా సమావేశంసీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**

**కొత్తగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రతీ ఎకరానికి సాగునీరు అందించి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని, ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పిన నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని తాటిపల్లి రెసిడెన్సీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 7,80,000 ఎకరాల ఆయకట్టు ఉండగా, ప్రస్తుతం కేవలం 2,40,000 ఎకరాలకే నీరు అందే పరిస్థితి ఉందన్నారు. సుమారు 100 కిలోమీటర్లకు పైగా గ్రావిటీ కాలువలు తవ్వి స్థానిక ప్రజలను నిర్వాసితులను చేసినప్పటికీ పూర్తి స్థాయిలో జిల్లా రైతాంగానికి సాగునీరు అందించకపోవడం దుర్మార్గమైనదన్నారు. ఆయకట్టు పరిధిని పెంచి ఇల్లందు, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లోని చెరువులను నింపి సాగునీరు అందించాలని కోరారు. నిత్యావసరాలు, పెట్రో ఉత్పత్తుల ధరలను నియంత్రించాలని, పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేయాలన్నారు. కేంద్రం మార్చిన 44 కార్మిక చట్టాలను రద్దు చేయాలని, విద్య, ఉపాధి హక్కులను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా చేర్చాలని స్పష్టం చేశారు. మతోన్మాద శక్తుల నుంచి దేశ ఐక్యతను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లాలో మిగిలిన 73,000 ఎకరాల పోడు భూములకు వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని, కేటీపీఎస్ సమీపంలో కొత్త ప్లాంటును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలానికి ఆనుకుని ఉన్న 5 గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని, విద్య, వైద్య రంగాలను పేదలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకై సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 14 వరకు "ప్రజా చైతన్య యాత్రలు" అందులో భాగంగా జాతీయ, జిల్లా స్థాయి సమస్యలపై భద్రాద్రి జిల్లాలో ఏదూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు అన్ని మండలాలను, గ్రామాలను కలుపుతూ యాత్రలు చేపడుతున్నామని తెలిపారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో లక్షలాది మందితో "దేశంలో మార్పు కోసం" భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. యాత్రలకు అన్నివర్గాల ప్రజలు సంఘీభావం తెలపాలని కోరారు. విలేకర్ల సమేషంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, చంద్రగిరి శ్రీనివాసరావు, వి పూర్ణచందర్ రావు, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, గనగళ్ల వీరాస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.



# ముని్సపాలిటీలో ప్రశ్నార్ధకంగా మారిన పాలకవర్గం తీరు

**అభివృద్ధిపై దృష్టి సారించకుంటే ముని్సపాలిటీని ముట్టడిస్తాం**

**బిజెపి జిల్లా కార్యదర్శి రామిశెట్టి**

మధిర ఆగస్టు 4 ప్రభాతవార్త



మధిర ముని్సపాలిటీలో పాలకవర్గం పనితీరు ప్రశ్నార్ధకంగా మారిందని జిల్లా బిజెపి కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముని్సపాలిటీలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న కార్యక్రమాలన్నీ పత్రికల్లో సోషల్ మీడియాలో ప్రకటనలకు పరిమితమవుతున్నాయని విమర్శించారు. కోట్ల రూపాయల అభివృద్ధి చేస్తున్నామంటూ ప్రకటనలు జరుగుతున్న క్రమంలో వాటి పర్యవేక్షణ అభివృద్ధి కమిటీ పేరుతో నిర్వహించడం నియోజకవర్గానికే ప్రత్యేకంగా అధికారం ఇవ్వడం పాలకవర్గాన్ని బాధ్యత రాహిత్యంగా పరోక్షంగా పేర్కొనడం జరుగుతుందని విమర్శించారు. రెండేళ్లుగా చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నేటికీ ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు, ఈ పనుల నాణ్యతపై ప్రశ్నించే వారే లేకుండా చేసి కోట్ల రూపాయలతో పనులు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ముని్సపాలిటీలో అన్ని వాటిల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని, చేపడుతున్న అభివృద్ధి పనులు పారదర్శకతకు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, ప్రజలు ఎన్నుకున్న పాలకవర్గం పనితీరు మారకుంటే రాజకీ యాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో కలిసి ముని్సపాలిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మధిర పట్టణ అధ్యక్షుడు శివరాజు సుమంత్ జిల్లా నాయకులు పాపట్ల రమేష్ చిలువేరు సాంబశివరావు మండల నాయకులు మాదిరాజు సాయిరాం బొడ్డు రామకృష్ణ చక్రవర్తుల వరదరాజన్ తదితరులు పాల్గొన్నారు

# పటిష్టమైన రహదారి నిర్మించాలి

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 04:



అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామ పరిధిలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయానికి సరైన రహదారి లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోడౌన్ వద్దకు రైతులకు ఎరువులు తీసుకొచ్చే భారీ లోడుతో కూడిన లారీలు రోడ్డు బలహీనంగా ఉండటంతో తరచూ బురదలో దిగబడిపోతున్నాయి. దీంతో గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి బజారులోని వ్యాపారులు,గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. వ్యవసాయ సేవలందించే కీలక సంస్థగా ఉన్న నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రతి సంవత్సరం భారీ స్థాయిలో ఎరువులు, విత్తనాల సరఫరా చేస్తూ ఆదాయం పొందుతున్నప్పటికీ, తమ కార్యాలయానికి వెళ్లే రహదారిని సైతం అభివృద్ధి చేసుకోలేకపోవడం ఆశ్చర్యకరమని ప్రజలు విమర్శిస్తున్నారు.గ్రామ పంచాయతీ తరుపున ఎన్ని సార్లు నిర్మించినా వచ్చే భారీ వాహనాలు ఈ దారిలోకి మల్లే సౌకర్యం లేకపోవటంతో దిగబడి పోయి,మంచినీటి పైప్ లైన్ లు పగిలిపోయి స్థానికులకు త్రాగునీటి సౌకర్యం ఇబ్బందులు కూడా ఏర్పడుతున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్టుగా నెల్లిపాక పిఎసిఎస్ పరిస్థితి ఉంది. కోట్ల రూపాయల లావాదేవీలు జరిగే సంస్థకు కనీస రహదారి కూడా లేకపోవడం బాధాకరం అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సారి ఎరువుల లారీలు రావడంతో బురద, దుమ్ము, ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని, అత్యవసర వాహనాల రాకపోకలకు కూడా ఆటంకం కలుగుతోందని వారు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,పాక్స్ పాలకవర్గం స్పందించి శాశ్వత సీసీ రోడ్డు లేదా బలమైన రహదారిని నిర్మించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఎరువుల బుకింగ్ కోసం కొత్త యాప్

మణుగూరు, ప్రభాతవార్త ఆగస్టు 04



:రైతులకు ఎరువుల విక్రయాల కోసం కేంద్ర ప్రభుత్వం ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ అనే కొత్త యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 నుంచి ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు రాష్ట్రంలోని మరో 10 జిల్లాల్లో ఈ యాప్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరుగుతాయన్నారు. పాత యాప్‌లో కేవలం యూరియా మాత్రమే ఉండేదని, ఈ కొత్త యాప్‌లో డి.ఎ.పి, కాంప్లెక్స్, పొటాష్ వంటి అన్ని ఎరువులను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. రైతు ।దీ లేదా ఆధార్ ద్వారా ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పంట వివరాలు నమోదు చేసి ఎరువులు బుక్ చేసుకోవచ్చన్నారు. బుకింగ్ తర్వాత వచ్చే క్యూఆర్ కోడ్, బుకింగ్ ఐడీ ద్వారా డీలర్ వద్ద 2 రోజుల్లోగా ఎరువులు పొందవచ్చని, అవసరం లేకుంటే బుకింగ్ రద్దు చేసుకునే వెసులుబాటు కూడా ఉందని ఆయన వివరించారు. కౌలు రైతులు, పట్టా లేని రైతులకు నాన్‌డిఎస్ విధానంలో ఎరువులు లభిస్తాయని, ఈ మార్పుపై రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పని చేయాలి..

కొణిజర్ల ఆగస్టు 4 ప్రభాత వార్త:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తాతా సుధాకర్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. తనికెళ్ళ గ్రామంలో టీడీప నేత తుప్పతి రామలక్ష్మణుడి సంతాప సభ మంగళవారం జరిగింది. తొలుత స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసిన వాళ్ళులు అర్పించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేయటం ద్వారా పార్టీ అభివృద్ధికి పాటుప డాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొల్లం రామారావు కడదాస్ రామారావు తుప్పతి బీరయ్య సీతమ్మ స్టాలిన్ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ద్వారా వ్యాధులకు దూరం

కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :

పరిసరాల పరిశుభ్రతను పా టించడం ద్వారా వ్యాధుల కు దూరంగా ఉండవచ్చు నని మండల వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి అన్నారు.కా మేపల్లి మండలం కొమ్మినేప ల్లి రైతు వేదికలో మంగళ వారం నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సి న జాగ్రత్తలు, నివారణ చర్యలు, పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్లన కలిగే ప్రయోజనాలపై ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అంటువ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలను తీసుకోవాలని కోరారు.అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిం చి అప్రమత్తం చేయాలన్నా రు.తల్లిపాల ప్రాధాన్యతను తల్లులకు వివరించి చైతన్య పరచాలని కోరారు.ఈ స మావేశంలో ఐసిడిఎస్ సిడిపిఓ కె.ఉమ,హెల్త్ సూపర్వైజర్ లు శ్రీకాంత్, రాధాకృష్ణ,లక్ష్మి, అంగన్వాడీ సూపర్వైజర్ లు,అంగన్వాడీ టీచర్ లు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.




## డిప్యూటేషన్లలో గందరగోళం,

**పాత డిప్యూటేషన్ రద్దు కాకుండానే వేరే పాఠశాలకు డిప్యూటేషన్ ..**

ఎర్రుపాలెం, ఆగస్టు 4, ప్రభాతవార్త.

మండలంలోని పలు పాఠశాలలకు ఇటీవల ఉపాధ్యాయుల సర్దుబాటు జరిగింది. ఎర్రుపాలెం ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న స్రవంతిని రేమిడిచర్ల ఉన్నత పాఠశాలకు డిప్యూటేషన్ గా కేటాయించారు. గత జనవరి నుంచి రేమిడిచర్ల ఉన్నత పాఠశాలలో స్రవంతి సోషల్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ఇటీవల జరిగిన సర్ ప్లస్ టీచర్ల సర్దుబాటులో గతంలో ఇచ్చిన డిప్యూటేషన్ రద్దు కాకుండానే ఆమెను మీనవోలు పాఠశాలకు బయాలజీ ఉపాధ్యాయురాలుగా కేటాయించడం, ఆమె స్థానంలో రేవిడిచర్ల ఉన్నత పాఠశాలకు కాంప్లెక్స్ తో సంబంధం లేని భీమవరం పాఠశాల సోషల్ ఉపాధ్యాయుని కేటాయించడం వెనుక ఎంఈఓ ప్రత్యేక చొరవ చూపడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్రవంతి గతంలో పనిచేస్తున్న రేమిడిచర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి అనుమతి తీసుకోకుండానే మీనవోలు పాఠశాలకు వెళ్లడం వెనుక ఎంఈఓ హస్తం ఉందని తేటతెల్లమవుతోంది. ఈ విషయంపై రేమిడిచర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అధికారులకు ఫిర్యాదు (కంప్లైంట్) చేశారు.

ఇప్పటికీ ఆమె దినసరి హాజరు రేవిడిచర్ల ఉన్నత పాఠశాలకు సంబంధించిన దానిలోనే చూపిస్తోంది. తనకు తెలియకుండా, తన అనుమతి లేకుండా మీనవోలు పాఠశాలకు వెళ్లిన స్రవంతిపై రేమిడిచర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆమె ఓడి (వీడీ)ని కూడా అప్రూవ్ చేయడం లేదు. దీనిపై జిల్లా అధికారులకు తెలియజేసినా కూడా ఇంత వరకు ఏ చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. .. భీమవరం పాఠశాల సోషల్ ఉపాధ్యాయుని మూడు రోజులు రామన్నపాలెం మరో మూడు రోజులు భీమవరం పాఠశాల లో విధులు నిర్వహించారు. సదరు ఉపాధ్యాయుని గందరగోళనికి గురి చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో విలేఖరి సత్యానందం మృతి

బోనకల్, ప్రభాతవార్త :



ఆ కలం ఆగిపోయింది...సుమారు పది సంవత్సరాల సుదీర్ఘ పాత్రికేయ ప్రస్థానం ముగిసి పోయింది..మండలానికి చెందిన ప్రముఖ పాత్రికేయుడు, గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన మందా సత్యనందం(36) విలేకరిగా విధులు నిర్వహిస్తు సోమవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో కన్నుమూశారు.మండల కేంద్రంలోని రావినూతల వైపు ఆర్‌ఓబి బ్రిడ్జి ముందు భాగంలో జరిగిన బైక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి విధితమే,సత్యనందం మృతితో పాత్రికేయులతో పాటు,రాజకీయ నాయకులు,అభిమానుల్లో విషాదం నింపింది.నిన్నటి వరకూ సన్నిహితులతో సరదాగా మాట్లాడిన ఆయన ఆకస్మిక మరణాన్ని పాత్రికేయులు నమ్మలేకున్నారు.మంగళవారం మధ్యాహ్నం ప్రముఖులు,జర్నలిస్టులు అశృనయనాల మధ్య అంత్య క్రియలు జరిగాయి,సత్యానందం మృతదేహానికి జర్నలిస్టులు కన్నీటి వీడ్కోలు పలికారు, సత్యానందం కు తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ,సత్యానందం మృతదేహానికి నివాళులర్పించిన వారిలో సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు. సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్. సిపిఐ మండల కార్యదర్శి వెంగల ఆనందరావు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు.గ్రామ ప్రజలు. అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు

## ఆదివాసి విద్యార్థికి రూ.10 వేల ఆర్థిక సహాయం

పినపాక ప్రభాతవార్త

మండల పరిధిలోని అమరారం గ్రామానికి చెందిన ఆదివాసి విద్యార్థి పూనెం రాకేష్‌కు ఆదివాసి విద్యానేస్తం ఆధ్వర్యంలో 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.శంకరయ్య-కమల దంపతుల కుమారుడైన రాకేష్, ప్రతిష్టాత్మకమైన జార్ఖండ్‌లోని ఎన్ఐటి జంషెడ్‌పూర్లో ఎంఎస్సీ కెమిస్ట్రీ కోర్సులో ప్రవేశం పొందడం సందర్భంగా ఈ సహాయం అందించారు. విద్యార్థి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఉన్నత విద్యకు చేయూతగా ఈ మొత్తాన్ని అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# సిండికేట్స్ దోపిడీ దందా...?

**కొణిజర్ల మండలంలో మద్యం అక్రమ విక్రయాలకు హద్దు అదుపు లేదు..!**

**ఎక్సైజ్ శాఖ ఉన్నా లేనట్లేనా....?**

**పల్లెల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు...**

**ఎమ్మార్పీలకు మించి మద్యం అమ్మకాల దోపిడీ..**

**నోట్లతో అధికారుల నోళ్లు ముయిస్తున్నారంటూ ఆరోపణలు..**

**పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు...**







**కొణిజర్ల ప్రభాత వార్త ఆగస్టు 4**

వడ్డించేవాడే మనవాడయితే చివరి బంతిలో కూర్చుంటేనేమనే చందంగా .కొణిజర్ల మండలంలో సిండికేట్ ముసుగులో అక్రమ మద్యం విక్రయాలకు హద్దు అదుపు లేకుండా పోయింది.. శిక్షించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులే మద్యం మాఫియా కు అండదండలు పుష్కలంగా అందిస్తుంటే అవినీతి అక్రమ దోపిడి దందాకు హద్దు అదుపే లేకుండా పోయింది అలా అడ్డదారి అక్రమ దోపిడీకి అంతా ఒకటయ్యారు.. వైన్ షాపుల యజమానులు సిండికేట్ గా తయారై అధిక ధరలకు మద్యాన్ని వక్రమార్గంలో అక్రమంగా అమ్మకాలకు శ్రీకారం చుట్టి అవినీతి అధికారుల సహకారంతో అక్రమాలకు పాల్పడుతున్న మద్యం సిండికేట్ దందాపై ప్రశ్నించే వారే లేకుండా పోవడంతో కంచే చేను మేస్తుంది అనే చందాన దోపిడీని అడ్డుకోవలసిన అధికారులు కాలయాపన చేయటంతో పాటు మద్యం మాఫియాకు కొమ్ముకాస్తున్నారనే విమర్శలు లేకపోలేదు మండల పరిధిలో గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నియంత్రించే నాధుడే కరువయ్యారు...మద్యపానం ప్రాణాంతకమనే సత్యాన్ని తెలంగాణ ప్రభుత్వం ఓ నినాదంగా తీసుకొని చిత్తశుద్ధితో గ్రామాల్లో అక్రమ బెల్ట్ మద్యం అమ్మకాలను నిరోధించి, ఒక్కో మండల కేంద్రాలకు జనాభా ప్రాతిపదికన కేవలం మూడు నాలుగు వైన్ షాపులకే లైసెన్స్ (పర్మిషన్) ఇచ్చి గ్రామాల్లో మద్యం విక్రయాలు జరుపకుండా నియంత్రణలోకి తెచ్చింది. కానీ కొందరు అదే లైసెన్సు ద్వారా వైన్ షాపులు తీసుకొని, ఆ ముసుగులో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, వైన్ షాపులు యజమానులు అందరూ ఒక్కటై సిండికేట్ గా మారి అక్రమార్జనే ధ్యేయంగా గ్రామాల్లో బెల్ట్ షాపులతో కుమ్మక్కై , దొడ్డిదారిలో మధ్యాన్ని సరఫరా చేస్తూ ఎమ్మార్పీ కి మించి అక్రమ ధరలకు మద్యం అమ్మకాలు చేయిస్తూ అడ్డు అదుపు లేకుండా,మద్యం మాఫియా సాగిస్తూ.. మందుబాబుల నడ్డి విరుస్తున్నారు . అట్టి సిండికేట్ మాఫియా అక్రమాలను కట్టడి చేయాల్సిన సంబంధిత వైరా ఎక్సైజ్ శాఖ అసలు ఉందో లేదో అన్న చందంగా వ్యవహరిస్తూ మిన్నకుండి చూస్తున్నట్లు వ్యవహారించడంతో.. కొనిజర్ల మండలంలో భరితెగించి అక్రమ మద్యం మాఫియా సాగిస్తున్న దందాపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.. వివరాల్లోకెళ్తే మండల పరిధిలో కొణిజర్ల మండల కేంద్రంలో మూడు మద్యం షాపులు, తనికెళ్ల గ్రామ శివారులో ఒక మద్యం షాపుతో కలిపి మొత్తం నాలుగు వైన్ షాపులకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఇట్టి అనుమతి ద్వారా లైసెన్స్ పొంది వైన్ షాపులు నడుపుతూనే, ఈ నాలుగు షాపుల యజమానులు అందరూ కలిసి అక్రమార్చనే ధ్యేయంగా, గ్రామాల్లో బెల్ట్ షాపులతో కొమ్మక్కై సిండికేట్ దందాగా మారి.. ప్రత్యేక సిండికేట్ స్టిక్కర్తో .. ప్రభుత్వ నిబంధనలను అడుగడుగునా ఉల్లంఘిస్తూ ఎమ్మార్పీ ధరలకు మించి అధిక ధరకు బెల్ట్ షాపులకు విక్రయాలు చేయిస్తూ, అక్రమ ధరల దందా దోపిడీ సాగిస్తున్నారనేది కళ్ళ ముందు నిత్యం కనబడుతున్న సత్యం.. ఇట్టి అక్రమ మద్యం దోపిడీ సాగిస్తున్న షాపుల యజమానుల సిండికేట్ దందాపై ప్రత్యేక నిఘా వేసి, బెల్ట్ షాపులను నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారుల ఉన్నారా లేరా అన్నట్లు పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో, యదేచ్ఛగా వైన్ షాపుల సుమసుగులో అక్రమ సిండికేట్ దందా సాగిస్తుండడంతో .. అటు మద్యం ప్రియులు అధిక ధరతో కొనడం ద్వారా నడ్డి విరిగినట్లవుతుందని బెంబేలెత్తుతున్నారు. వాస్తవానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ 2025 27ప్రకారం..ప్రతి వైన్ షాపుల్లో కనీసం 3 సీసీటీవీ కెమెరాలను అమర్చి,ఎక్సైజ్ శాఖ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించి, వారి పర్యవేక్షణలోనే మద్యం నిల్వలు, విక్రయాలు, లావాదేవీలకు సంబంధించి కంప్యూటర్ బిల్లులు ఇవ్వడంతోపాటు,మద్యం సీసాలపై ముద్రించిన ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు జరిగేలా పర్యవేక్షించి ,అక్రమ సిండికేట్ల , ద్వారా గ్రామాల్లో దుకాణాలు, హోటల్లు, నివాస ప్రాంతాల్లో, చట్టవిరుద్ధంగా నడిచే బెల్ట్ షాపులకు ఎటువంటి చట్టపరమైన గుర్తింపు లేదని ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా స్పష్టం చేసి చట్టం రూపంలో అమలుకు శ్రీకారం చుట్టింది.. అట్టి నిబంధనకు చట్ట విరుద్ధంగా ఎవరైనా వైన్ షాపుల నుండి బెల్ట్ షాపులకు సిండికేట్ గా అక్రమ మద్యాన్ని సరఫరా చేసినా, ఎమ్మార్పీ ధరకు మించి మద్యం అమ్మినా .. వారి వైన్ షాపుల లైసెన్స్ రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖ అధికారులదే..కానీ ఆ అధికారులు చట్టాన్ని అమలు చేయడంలో విఫలమవడంతో..,

**కంప్లైంట్ ఇస్తే చర్యలు తీసుకుంటా... ఎక్సైజ్ సీఐ**

**కొణిజర్ల మండలంలో పేట్రేగి పోతున్నమద్యం మాఫియా పై స్థానిక ఎక్సైజ్ సీఐ మమతను వార్త ప్రతినిధి వివరణ కోరగా వైన్ షాపులు సిండికేటుగా మారి గ్రామాల్లో బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేయడం లేదని, ఎమ్మార్పీకు మించి మద్యం అమ్ముతున్నారనే కంప్లైంట్ మాకు రాలేదని, అట్టి విషయమై ఎవరైనా కంప్లైంట్ చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.**

కొనిజర్ల మండలంలో ఒక్కో గ్రామంలో సుమారు పది నుంచి ముప్పై బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి , వైన్ షాపుల నుండి సిండికేట్ స్టిక్కర్ తో మద్యాన్ని యదేచ్ఛగా, తెచ్చి ఎమ్మార్పీ ధరలకు మించి ఒక్కో బాటిల్ పై 10 నుంచి 50 రూపాయల వరకు అమ్ముతూ , అక్రమ లాభార్జన చేస్తూ, మందుబాబుల నడ్డి విరుస్తుండడంతో బెంబేలెత్తుతూ.. కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులే , అక్రమ సిండికేట్ , బెల్ట్ షాపు యజమానులకు కొమ్ము కాస్తున్నట్లు ఉందని మద్యం ప్రియుల అనుమానం వ్యక్తం చేసి విమర్శిస్తున్నారు. ఇలా ఏడు ఎనిమిది నెలల పొద్దు మండలంలో అక్రమ సిండికేట్ దందా వ్యవహారం నిర్భీతిగా సాగిస్తున్నారు.. ఐనా కూడా ఏ ఒక్క షాపుపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడంతో.. ఎక్సైజ్ శాఖ అధికారులే అక్రమ సిండికేట్ దారులకు బాహాటంగా సహకరిస్తున్నారనే అనుమానాలు మద్యం ప్రియులు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు మేల్కొని అక్రమ సిండికేట్ మద్యం దందా, బెల్ట్ మాఫియా సూత్ర పాత్రధారు లను పట్టుకొని, నిజా నిజాలు తేల్చిఅక్రమాలకు పాల్పడిన సంబంధిత వైన్ షాపుల లైసెన్సు రద్దుచేసి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో యదేచిగా బెల్టు షాపుల ద్వారా సాగుతున్న మధ్యాన్ని పూర్తిస్థాయిలో అరికట్టి గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

**మందు బాబులు జరభద్రం...**

అతిగా మద్యం సేవించడం ప్రాణాంతకమేనని పలు వైద్య నివేదికల ద్వారా రుజువయ్యాయి. అట్టి సంగతి తెలిసి కూడా మందుబాబులు, మోతాదుకు మించి మించి మద్యం తాగి ఆరోగ్యాన్ని పాడు చేసుకుని , కుటుంబాలను దూరం చేసుకొని, ప్రాణాల పోగొట్టుకోవద్దని , అలా జరిగితే కన్న బిడ్డలు కుటుంబ సభ్యులు రోడ్డున పడే ప్రమాదం లేకపోలేదని సత్యాన్ని గుర్తించాలని, మద్యం వద్దు కుటుంబమే ముద్దు అనే నే నినాదంతో ముందుకు సాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంత కోరుతున్నారు.

## టి.యు.డబ్ల్యూజే (ఐజేయూ) నూతన కమిటీల ఏకగ్రీవ ఎన్నిక

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త ఆగస్టు 4**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టి.యు.డబ్ల్యూజే-ఐజేయూ) బూర్గంపహాడ్ మండల ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐజేయు జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం అధ్యక్షతన బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజరలో మంగళవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రింట్ మీడియా కమిటీ అధ్యక్షుడిగా జక్కిరెడ్డి మల్లారెడ్డి (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శిగా కోట రమేష్ (ప్రజా ప్రతిభ), కోశాధికారిగా దానూరి శ్రీనివాస్ (నేటిదర్శిని) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పల్లంటి రమేష్ (తెలుగుప్రభ), కేసుపాక రాజా (మన భద్రాద్రి), సహాయ కార్యదర్శులుగా చేతుల శ్రీనివాస్ (ప్రజాదర్బార్), గార్లపాటి శంకర్ (వేటు న్యూస్) ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా ఎం.డి.ముజాఫర్ (విజన్ ఆంధ్ర), మచ్చా సురేష్ (ప్రజా జ్యోతి), పల్లంటి హరీష్ (విజయ క్రాంతి) ఎంపికయ్యారు. ఎలక్ట్రానిక్




మీడియా కమిటీ మండల అధ్యక్షుడిగా కుందూరు శ్రీనివాస్‌రెడ్డి (6 టీవీ), కార్యదర్శిగా నుసుం సుబ్బారెడ్డి (మహా టీవీ), ట్రెజరర్‌గా పోతిరెడ్డి వెంకటరామిరెడ్డి (సాక్షి టీవీ), గౌరవ అధ్యక్షుడిగా ఎన్. రమేష్ (ప్రజావాణి) ఎన్నిక య్యారు. ఉపాధ్యక్షులుగా మూల వెంకట రమణారెడ్డి (రాజ్ న్యూస్), బి. రాజా (ఏబి న్యూస్), సహాయ కార్యదర్శులుగా మహేష్‌రెడ్డి (ఐ న్యూస్), సుధాకర్ జి (ఎస్ న్యూస్), సహాయ ట్రెజరర్‌గా బత్తుల రఘు (వి బి న్యూస్) ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా ఆదినారాయణ (డి ఆర్ డి న్యూస్), పేరాల శ్రీనివాస్, వి. సందీప్ (ఫ్లాష్ న్యూస్9) ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యు లకు ఐజెయు నేషనల్ కమిటీ సభ్యులు రమణా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్,జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి జునుముల రమేష్‌లతో పాటు పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తి అభివృద్ధికి నూతన కమిటీలు సమిష్టిగా కృషిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి చీమకుర్తి శ్రీనివాసరావు,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నాగచంద్ర, కోశాధికారి రాజేష్ ఉపాధ్యక్షులు తాళ్లూరు శ్రీహరి, చంద్రశేఖర్, మారుతి శ్రీనివాసరావు,ప్రింట్ మీడియా పినపాక డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ ,జోషి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పంపన రమేష్, డివిజన్ కమిటీ కార్యవర్గ సభ్యులు శివ, నరసింహారెడ్డి, గుర్రం రవి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు అప్రమత్తంగా ఉండాలి

**అభ్యంతరకర పోస్టులపై బాధ్యత గ్రూప్ అడ్మిన్ లదే**

**అశ్వాపురం సీఐ సిహెచ్ ఎల్లయ్య**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 04**

వాట్సాప్ గ్రూపుల్లో సభ్యులు చేసే ప్రతి పోస్టుపై గ్రూప్ అడ్మిన్‌లు అప్రమత్తంగా ఉండాలని అశ్వాపురం సీఐ ఎల్లయ్య సూచించారు.గ్రూపులో ఎవరైనా సభ్యులు అభ్యంతరకరమైన, అసభ్యకరమైన, విద్వేష పూరితమైన లేదా చట్టవిరుద్ధమైన పోస్టులు, సందేశాలు, ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని తెలిపారు.అటువంటి పోస్టులు చేసే సభ్యులను వెంటనే గ్రూపు నుంచి తొలగించాలని, అవసరమైతే సంబంధిత అధికారు లకు సమాచారం అందించాలని గ్రూప్ అడ్మిన్‌లకు సూచించారు. సోషల్ మీడియా వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని,చట్టాన్ని ఉల్లంఘించే పోస్టులు సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రజలు సోషల్ మీడియాలో సమాచారాన్ని షేర్ చేసే ముందు దాని నిజానిజాలను నిర్ధారించుకోవాలని, పుకార్లు,రెచ్చగొట్టే వ్యాఖ్యలు,మత,కుల విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు,అసత్య ప్రచారాలకు దూరంగా ఉండాలని సీఐ ఎల్లయ్య సూచించారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలను ప్రోత్సహించే లేదా అభ్యంతరకర పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సోషల్ మీడియా ప్రజలకు ఉపయోగపడే వేదిక కావాలి కానీ అపోహలు, అసత్య ప్రచారం, అభ్యంతరకర పోస్టులకు కాదు అని సీఐ ఎల్లయ్య స్పష్టం చేశారు.

# సీతారామ ప్రాజెక్టు శకంలో మరో కీలక ఘట్టం

**మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకానికి మోటారు అమరిక**

**ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన ఎమ్మెల్యే**

**సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వైయస్సార్ సంకల్పమే.**

**రీ డిజైన్ పేరుతో మోసం చేసిన గత ప్రభుత్వం**

**తుమ్మలచెరువు ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా**

**ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తా. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**



**అశ్వాపురం, ప్రభాతవార్త ఆగస్టు 04**

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టు శకంలో మరో కీలక ఘట్టం చోటు చేసుకుంది. పినపాక నియోజకవర్గ రైతుల సాగు భూములకు నీరు అందించే సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగంగా సోమవారం 1.8 మెగావాట్ల సామర్థ్యం గల ఇండక్షన్ మోటార్ ను అమర్చారు. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మోటార్ ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లోని చివరి ఎకరా వరకు సాగునీరు అందించడానికి ప్రజాప్రభుత్వం లో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నామని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ఎప్పటికప్పుడు మారేళ్ళపాడు పనులను పర్యవేక్షి స్తున్నారని, త్వరలోనే రైతులందరికీ సాగునీరు అందిస్తామని తెలిపారు. మారెళ్ళ పాడు లెఫ్ట్ కెనాల్ ద్వారా ఆరు గ్రామపంచాయతీలోని సుమారు 10,000 ఎకరాలకు సాగునీరు అందనుందని, త్వరలోనే రైట్ కెనాల్ పనులు కూడా భూసేకరణ చేసి మొదలుపెడతామని, టెండర్లను పిలవనున్నామని, ఈ నిర్మాణం వల్ల 9 గ్రామాలలోని పది చెరువులకు సాగునీరు అందించడం ద్వారా సుమారు 20,000 ఎకరాలకు సాగునీరు అందిస్తామని, ఇట్టి భూ సేకరణకు రైతులు సహకరించాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి సంకల్పమే నేటి సీతారామ ప్రాజెక్టు నిర్మాణమని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో 1685 కోట్లతో నిర్మించ తలపెట్టిన రాజీవ్ సాగర్ ప్రాజెక్టును 19,324 కోట్లకు నిర్మాణ వ్యయాన్ని పెంచి సీతారామ ప్రాజెక్టుగా నామకరణం చేసి నేటికీ పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో శరవేగంగా పనులు పూర్తవుతున్నాయని తెలిపారు. 2005 డిసెంబర్ 31వ తారీకున వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో రాజీవ్ సాగర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో నేను బూర్గంపహాడ్ ఎమ్మెల్యేగా పాల్గొన్నానని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా గోదావరి జలాలతో రైతుల కాళ్ళ కడిగే అదృష్టం లభించిందని, ఒక ప్రజా ప్రతినిధిగా ఇంతకన్నా ధన్యమైన జీవితం ఏముంటుందని ఆయన దగ్గర స్వరంతో అన్నారు. సీతమ్మ బ్యారేజ్‌కు కూడా పర్యావరణ అనుమతులు లభించాయని వాటి నిర్మాణ పనులు కూడా త్వరలోనే మొదలు పెడతామన్నారు. 10 సంవత్సరాలు పనిచేయలేకపోయిన ప్రతిపక్షాలు నేడు విమర్శలు మొదలుపెట్టాయని, అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని, నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులకు సాగు నీళ్ళు అందించే ప్రయత్నం చేస్తా ఉంటే అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని పద్ధతిగా మాట్లాడాలని హితవు పలికారు. ఈ ప్రాంతం మొత్తం కేటీపీఎస్, బిపిఎల్, హెవీ వాటర్ ప్లాంట్, సింగరేణి వంటి ఫ్యాక్టరీలతో ఇండస్ట్రియల్ కారిడార్ గా ఉందని, వారంతపు విడిది కోసం ఉద్యోగులు ఈ ప్రాంతాన్నికి కుటుంబ సమేతంగా సందర్శిస్తున్నారని, సీతమ్మ సాగర్ పనులు కూడా మొదలుపెట్టనున్నామని, కాకతీయుల ప్రసిద్ధిగాంచిన తుమ్మలచెరువు ఈ ప్రాంతంలోనే ఉందని, త్వరలోనే ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం జీవన ధారగా మారి రైతుల జీవనాడిగా చరిత్రలో నిలిచిపోతుం దని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు విమర్శలు మాని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామ ఈఈ తెల్ల వెంకటేశ్వరరావు, డిఈ శ్రీనివాస్, మెగా కంపెనీ అధికారులు, ఇంజనీర్లు, తాసిల్దార్ సూర్యప్రకాష్, ఎంపీడీవో ముత్యాలరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి రమేష్, గాదె కేశవరెడ్డి, వేములపల్లి రమేష్, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఆవుల రవి, ఊకే అనిల్ కుమార్, భూరెడ్డి వెంకట్‌రెడ్డి, చుంచు ఏకాంబరం, గొల్లపల్లి నరేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచ్లు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుట్టలను మింగేస్తున్న..
# మట్టి మాఫియా



జెసిబిలతో తవ్వకాల పట్టించుకోని అధికారులు



**టేకులపల్లి, ప్రభాతవార్త**

టేకులపల్లి మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అంజనాపాలెం సమీపంలోని గుట్టను భారీగా జెసిబిలతో తవ్వి, రాత్రింబవళ్ల వంద లాది ట్రక్కులు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారని స్థానిక గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖలకు సమాచారం ఇచ్చినా ఇప్పటి వరకు సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థుల కథనం ప్రకారం. అంజనాపాలెం పరిసర ప్రాంతాల్లో గుట్టలను తవ్వి మట్టిని భారీ ఎత్తున విక్రయిస్తున్నారని, మండల వ్యాప్తంగా.. బొమ్మనపల్లి, దంతెలతండా, సంపత్ నగర్, మద్రాస్ తండా పరిసర ప్రాంతాల్లో ఒక్కో ట్రాక్టర్ మట్టిని రూ.700 నుంచి రూ.800 వరకు విక్రయిస్తున్నారనే ప్రచారం జరుగుతోందని చెబుతు న్నారు. ఈ అక్రమ వ్యాపారం ద్వారా ప్రతిరోజూ భారీ మొత్తంలో డబ్బు చేతులు మారుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా పగలు రాత్రి తేడా లేకుండా వందలాది ట్రాక్టర్లను నడుపుతున్న పట్టింపు లేదని అధికారులపై విమర్శలు వినిపిస్తున్నాయి.. అతివేగంగా రాకపోకలు సాగిస్తున్న ట్రాక్టర్లు, ట్రక్కుల వల్ల గ్రామ రహదారులపై నిత్యం ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు చెబుతున్నారు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దుమ్ము కాలుష్యంతో ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుట్టలను విచక్షణారహి తంగా తవ్వేయడంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, ప్రభుత్వ ఆదాయానికి కూడా గండి పడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. జిల్లా యం త్రాంగం ప్రత్యేక దృష్టి సారించి అక్రమ మట్టి తవ్వ కాలను వెంటనే అరికట్టి, బాధ్యులెవరైనా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

దీనిపై టేకులపల్లి తాసిల్దార్ లంకపల్లి వీరభద్రం వివ రణ కోరగా... మట్టి రవాణాకు ఎటువంటి అను మతి ఇవ్వలేదని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని, మట్టి అక్రమరవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.

# గ్రంథాలయాలకు సొంత భవనాలు

**పండితాపురం, కామేపల్లి శాఖా గ్రంథాలయాలను పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి.ఖాదర్ బాబా**

**విద్యార్థులు ఫోన్లకు దూరంగా ఉండి విజ్ఞానాన్ని పెంచుకోవాలి**

**గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

**విజ్ఞాన కేంద్రాల అభివృద్ధికి తోడ్పడాలి**



**కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి.ఖాదర్ బాబా, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ తో కలిసి కామేపల్లి మండలం లోని పండితాపురం, కామేపల్లి శాఖా గ్రంథాల యాలను మంగళవారం సందర్శించి గ్రంథాలయాల నిర్వహణ, భవనాల పరి స్థితి, పాఠకులకు అందుతు న్న సౌకర్యాలను పరిశీలిం చారు. పండితాపురం శాఖా గ్రంథాలయాన్ని పరిశీలించి న చైర్మన్ గ్రంథాలయ భవ నం పూర్తిగా శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థులు, ఉద్యోగార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక భవనంలో గ్రం థాలయాన్ని కొనసాగించి, నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాదావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, జీపీ కార్యదర్శి జి.శంకర్ స్థానిక నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం కామేపల్లి శాఖా గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్ ఆ గ్రంథాలయ భవనం కూడా శిథిలావస్థలో ఉండటంతో గ్రంథాలయాన్ని తాత్కాలిక గా వేరే భవనానికి మార్చి నిర్వహించడంతో పాటు, నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతామని హా మీ ఇచ్చారు. ఈ సందర్భం గా సీనియర్ జర్నలిస్టు కోటగిరి రాము, నిత్య పాఠ కులు దేవెల రంగయ్య, కొమ్మినేని భద్రయ్య, మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం, మాజీ ఉప సర్పం చ్ రాయల లక్ష్మయ్య, ఆర్యే పురం వార్డు సభ్యులు, బీజే పీ రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, గ్రామ పెద్దలుపోలూరి రామచంద్రయ్య, కొనకంచి శంకర రావు, ఏపూరి వెంకటేశ్వర్లు పుచ్చకాయల సత్యనారా యణ, పుచ్చకాయల రామ కృష్ణ, పేరసాని వెంకటేశ్వర్లు, కిషన్, ప్రముఖ సామాజికవేత్త, జాతీయ ఉత్తమ అవా ర్డు గ్రహీత చిలుముల రమేష్ చైర్మన్‌ని కలిసి గ్రంథాల య అభివృద్ధికి సంబంధిం చిన వలు సూచనలు చేశారు. చైర్మన్‌ను శాలువా కప్పి సత్కరిం చారు. గ్రంథాలయంకు సొంత భవనం మంజూరు చేసి నిర్మించాలని, గ్రంథాలయం లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి.ఖాదర్ బాబా మాట్లాడుతూ పోటీ పరీక్ష లకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్త కాలను "రీడర్స్ ఆన్ డిమాండ్" విధానంలో కొను గోలు చేసి గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచుతు న్నామని తెలిపారు. విద్యార్థులు ఆ పుస్తకాలను సద్వి నియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించి, ప్రభుత్వ ఉద్యోగాలు పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఫోన్లు పక్క నపెట్టి విజ్ఞానాన్ని పెంపొ ందించుకోవాలని కోరారు. గ్రంథాలయం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాల యాల అభివృద్ధికి, సదుపాయాల మెరుగుదలకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ, సీనియర్ అసిస్టెంట్ పి.నం తోష్, గ్రంథపాలకులు ఎం. నవీన్ కుమార్, సిహెచ్. శ్రీనివాసు, కార్యాలయ సిబ్బంది భాస్కర్, పార్ట్‌టైమ్ వర్కర్ రమేష్, ఇరు శాఖా గ్రంథాలయాల పాఠకులు, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పీకే ఓసీ2 డీప్ సైడ్ ప్రాజెక్టు సింగరేణికి దక్కడం కార్మికుల ఘన విజయం: ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 04:**

మణుగూరు ఏరియా పీకే ఓసీ 2 డిప్ సైడ్ గనిని సింగరేణి సంస్థకే దక్కడం సింగరేణి కార్మికుల ఘన విజయమని., ఈ గని మణుగూరు ప్రాంత మనుగడకు, అభివృద్ధికి మణిహారంలా నిలుస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీకే ఓసీ2 ప్రాజెక్టు ప్రాంగణంలో ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు..పీకే ఓసీ2 డీప్ సైడ్ బొగ్గు గనిని సింగరేణి సంస్థకు కేటాయించడం ద్వారా వేలాది మంది కార్మికుల ఉపాధి భద్రతకు కొండంత అభయం లభించిందని అన్నారు. పీకేఓసీ 2 డీప్ సైడ్ గనిని సింగరేణికి దక్కించేందుకు కార్మిక సంఘాలు, ప్రజాప్రతినిధులతో కలిసి నిరంతరం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని, ఆ కృషి నేడు ఫలించిందని తెలిపారు. ఈ గని లభించడం వల్ల సింగరేణి సంస్థ మరింత బలోపేతం కావడమే





కాకుండా, వేలాది కుటుంబాల ఉద్యోగ భద్రతకు, స్థానిక యువత ఉపాధి అవకాశాలకు పెద్దపీట వేసినట్లయిందన్నారు. ఈ సందర్భంగా గని కేటాయింపునకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు ఎమ్మెల్యేతో పాటు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తొలుతసింగరేణి పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, మణుగూరు ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును సింగరేణి కార్మికులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రాజెక్టు క్యాంటీన్‌లో కార్మికులతో కలిసి సరదాగా టిఫిన్ చేస్తూ ఆప్యాయంగా ముచ్చటించారు. వారి సమస్యలు, పని పరిస్థితులను అడిగి తెలుసుకుని, ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలబడతానని భరోసానిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ కమిటి నాయకులు సీ. త్యాగరాజన్. మణుగూరు ఏరియా ఐఎన్టీ యూసీ నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, సింగరేణి కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ గ్రామాలలో ఇంటింటి సర్వే చేయాలి

**.పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 04.**

పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సేవలు, రికార్డులు,నివేదికలు, వార్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.సమావేశంలో డీఎంహెచ్ఓ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగీ, మలేరియా,వైరల్ ఫీవర్ వంటి సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్నందున క్షేత్ర వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు.జ్వరంతో బాధపడుతున్న వారిని వెంటనే గుర్తించి అవసరమైన రక్త నమూనాలు సేకరించి పరీక్షలు



చేయాలని, ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు.ప్రతి మంగళవారం, శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ యాంటీ లార్వల్ చర్యలు చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు.అలాగే 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వెంటనే సేవలు అందించేలా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమం అనంతరం డీఎంహెచ్ఓ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రతాప్, వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్,హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రాంప్రసాద్, హనుమంతు, సూపర్వైజర్లు,ఆశా కార్యకర్తలు,ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడం సిగ్గుచేటు.

### బిఆర్ఎస్ మండల నాయకులు.

**పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 04.**

మహిళను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడం అత్యంత సిగ్గుచేటైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తీవ్రంగా విమర్శించారు.మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుపై నమోదైన కేసు పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాల్లో భాగమేనని వారు ఆరోపించారు. ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాజకీయంగా రేగా కాంతారావును ఎదుర్కోలేక కాంగ్రెస్ పార్టీ తప్పుడు కేసులను ఆశ్రయిస్తోందని విమర్శించారు.ప్రజల్లో బిఆర్ఎస్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని, అందుకే ఇలాంటి ఆరోపణలు,కేసులతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.రేగా కాంతారావుపై నమోదైన కేసు ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉందని



గుర్తుచేసిన నాయకులు,ఆ కేసులో నిజానిజాలు తేల్చాల్సింది కోర్టేనని, కాంగ్రెస్ పార్టీ కాదని స్పష్టం చేశారు. విచారణ పూర్తికాకముందే కాంగ్రెస్ నాయకులు తీర్పులు చెప్పడం చట్టాన్ని, న్యాయవ్యవస్థను అవమానించడమేనన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సర్పంచులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా మహిళలను మోసం చేసిందని ఆరోపించారు. మహిళల సంక్షేమం పేరుతో ప్రచారం చేసిన పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పుడు మహిళలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం దురదృష్టకరమని అన్నారు.సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య,సీనియర్ నాయకులు వాసు బాబు మాట్లాడుతూ రేగా కాంతారావుపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవేనని, చట్టపరమైన ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎవరూ అనవసర వ్యాఖ్యలు చేయరాదని సూచించారు.కాంగ్రెస్ నాయకులు పదేపదే అసత్య ఆరోపణలు చేస్తూ,వ్యక్తిగత విమర్శలకు దిగితే బిఆర్ఎస్ పార్టీ సైతం ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం ఇస్తుందని హెచ్చరించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు బుల్లిబాబు,మైనార్టీ సెల్ నాయకులు జహంగీర్,మాజీ ఎంపీటీసీ శేఖర్ లు మాట్లాడుతూ రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలు ఉండాలని, వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలు ప్రజాస్వామ్యానికి మంచివి కావన్నారు . ప్రజలు నిజాలను గమనిస్తున్నారని, రాజకీయ కక్షసాధింపును ఎప్పటికీ సమర్థించరని అన్నారు. రేగా కాంతారావుకు సంఘీభావం తెలిపారు. కేసు విషయంలో కోర్టు ఇచ్చే తీర్పును అందరూ గౌరవించాలన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ మండలానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమ్మరి గూడెంలో రెవెన్యూ గ్రామ సభ.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 04:**

మండలం లో భూముల సర్వే చేయనున్నారు.తొలుత పైలట్ ప్రాజెక్టు గా కుమ్మరి గూడెం గ్రామం ఎంపికైంది. రెవిన్యూ అధికారులు ఆ గ్రామం లో గ్రామ సభ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు.త్వరలో రీసర్వే చేసి భూదార్ నెంబర్ ఇవ్వనున్నారు.కార్యక్రమం లో తహసీల్దార్ సూర్య ప్రకాష్,ఆర్ఐ లీలావతి, సర్వేయర్ ప్రవీణ్,ఏడియస్ శ్రీనివాస్,డిఐయస్ బాశి మియా,జిపిఓ లు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే పాయంను కలిసిన సింగరేణి అధికారులు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 04**

:సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ2 డీప్ సైడ్ గనిని సింగరేణి సంస్థ వేలంలో దక్కించుకోవడంలో విశేష కృషి చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మంగళవారం ఎమ్మెల్యే మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్ హౌస్ లో సింగరేణి అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ గని సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కృషిని అధికారులు కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. నూతన ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, సింగరేణితో పాటు ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. భవిష్యత్తులోనూ సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం దుర్గం రామచందర్, ఎస్ఓ టు జీఎం వెంకట రామారావు, పీఓ శ్రీనివాస చారి, ఏజీఎం (పర్సనల్ )రమేష్, డీజీఎం(సివిల్ ) శివప్రసాద్, ఎస్టేట్ ఆఫీసర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం ఫ్రైడేడ్రై డే నిర్వహించాలి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 04:**

మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య అండ్ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆశా డే సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతి శుక్రవారం ఖీఫ్రైడే డ్రై డేఖీ నిర్వహించి నిల్వ నీటిని ఖాళీ చేయాలని సూచించారు. కౌమార బాలికలు, గర్భిణులు, బాలింతలలో రక్తహీనత (అనీమియా) నివారణకు ఆకుకూరలు, పప్పులు, బెల్లం, గుడ్లతో కూడిన పౌష్టికాహారం అందించడంతో పాటు, క్రమం తప్పకుండా ఐరన్, కాల్షియం మాత్రలు వాడాలని తెలిపారు. తల్లి పాల ప్రాముఖ్యతను వివరించిన ఆయన, ప్రతి ఇంట ఆరోగ్యంపై ఆశా కార్యకర్తలు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీచ రాజకీయాలు మానుకోవాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 04:**



బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై కాంగ్రెస్ నాయ కులు చేస్తున్న ఆరోపణలను మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాళ్లు రమాదేవి, చంద్రకళ తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, రేగా కాంతారావుకు పెరుగుతున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక ఒక మహిళను అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు బనాయించే నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. హామీలు నెరవేర్చక ప్రజల్లో ఆదరణ కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమని, త్వరలోనే ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మహిళా నాయకులు మునెమ్మ, సుహాసిని, శ్రీలత, రజిత, జ్యోతి పాల్గొన్నారు.

# ప్రజల దారికి మట్టి కుప్పలు... మూడు కాలనీల వాసుల ఆగ్రహం

## 40-50 ఏళ్లుగా వినియోగంలో ఉన్న రహదారిని మూసి వేయొద్దంటూ నిరసన

ఇల్లందు, ఆగస్టు 4, ప్రభాతవార్త:





బాలాజీ నగర్, సంజయ్ నగర్, ఆజాద్ నగర్, కోరగుట్ట ప్రాంతాల ప్రజలు దశాబ్దాలుగా వినియోగిస్తున్న ప్రధాన రహదారిపై పెద్దఎత్తున మట్టి కుప్పలు పోసి రాకపోకలకు అంతరాయం కలిగించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 40 నుంచి 50 సంవత్సరాలుగా వందలాది మంది ఈ రహదారి గుండా ప్రధాన రహదారికి వెళ్లి వస్తుండగా, ఇటీవల మట్టి కుప్పలు వేయడంతో ప్రయాణికులు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆటో డ్రైవర్లు అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తోందని చెప్పి ఎక్కువ చార్జీలు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో మూడు కాలనీలకు చెందిన ప్రజలు బాలాజీ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకుని గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, కార్యదర్శిని నిలదీశారు. రహదారిపై వేసిన మట్టి కుప్పలను వెంటనే తొలగించి సమీపంలోని లోయ ప్రాంతంలో పూడ్చివేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల రాకపోకలకు ఉపయోగపడుతున్న ప్రధాన రహదారిని కావాలనే మూసివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ చర్యలను వెంటనే నిలిపివేయకపోతే తీవ్ర ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానికుడు నిమ్మల రాములు మాట్లాడుతూ, ప్రజలు ఎన్నేళ్లుగా ఉపయోగిస్తున్న దారిని మూసివేస్తే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శిని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పులి సైదులు, స్థానిక నాయకులు, మూడు కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రహదారిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# మోడల్ మార్కెట్‌లో ఏకరీతి ధరలే అమలు కావాలి

## ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు, ఆగస్టు 4, ప్రభాతవార్త:






ఇల్లందు నూతన మోడల్ మార్కెట్‌లో వినియోగదారులకు ఒకే ధరలో నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉండేలా వ్యాపారులందరూ ఏకరీతి ధర విధానాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. వ్యాపారుల మధ్య అనారోగ్యకరమైన పోటీకి తావులేకుండా, వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టేలా సామూహిక నిర్ణయాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో కూరగాయల వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో చిరు వ్యాపారుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ఆధునిక మోడల్ మార్కెట్‌ను నిర్మించిందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యాపారులు పరస్పర సహకారంతో వ్యాపారాలు నిర్వహించాలని సూచించారు. మార్కెట్‌లో ధరల విషయంలో గందరగోళం లేకుండా వ్యాపారులే ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని, ధరల నిర్ణయం, మార్కెట్ నిర్వహణ, వినియోగదారుల సేవలపై సామూహిక నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. చిరు వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మార్కెట్ పరిసరాల్లో ఇంకా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యంగా మార్కెట్ చుట్టూ షెడ్ల నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తామని, అప్పటి వరకు వ్యాపారులందరూ ఐకమత్యంతో వ్యాపారాలను కొనసాగించాలని సూచించారు. ప్రజలకు న్యాయమైన ధరలకు నాణ్యమైన కూరగాయలు అందించడంతో పాటు వ్యాపారులకు మెరుగైన వాణిజ్య వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వ్యాపారుల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మున్సిపల్ కమిషనర్ సందీప్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బొళ్ళ సూర్యం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, మాజీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కూరగాయల వ్యాపారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల డిమాండ్లపై ప్రతిష్ఠంభన

## కమిషనర్‌తో టీయూసీఐ చర్చలు ఫలించలేదు... సమ్మెకు మార్గం సుగమం?

ఇల్లందు అర్బన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:



ఇల్లందు మున్సిపాలిటీలో కాంట్రాక్ట్, ఎన్ఎంఆర్ కార్మికుల సమస్యల పరిష్కారంపై తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) ఇచ్చిన సమ్మె నోటీసు నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్‌తో మంగళవారం నిర్వహించిన చర్చలు ఫలించలేదు. ఐదు ప్రధాన డిమాండ్లపై జరిగిన సమావేశంలో రెండు అంశాలపై మాత్రమే సానుకూల స్పందన లభించగా, కీలకమైన మిగతా డిమాండ్లపై స్పష్టమైన హామీ రాకపోవడంతో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. మున్సిపల్ కమిషనర్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో 42 నెలలుగా పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల పీఎఫ్ బకాయిలు, 12 నెలల పీఆర్సీ ఏరియర్స్, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించడం, 2018 నుంచి ఎన్ఎంఆర్ రిక్షా పుల్లర్ల పీఎఫ్ బకాయిల చెల్లింపు, ప్రతి నెలా కార్మికులకు పే షీట్లు అందజేయడం వంటి ఐదు ప్రధాన డిమాండ్లను యూనియన్ ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ డిమాండ్లలో పీఆర్సీ బకాయిలు, ప్రతి నెలా పే షీట్లు ఇవ్వాలనే అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. పీఎఫ్ బకాయిల చెల్లింపు, మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించడం, ఎన్ఎంఆర్ కార్మికుల పీఎఫ్ బకాయిల వంటి కీలక అంశాలపై మరింత సమయం కావాలని అధికారులు కోరినట్లు వెల్లడించారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగం కల్పించాలనే డిమాండ్‌పై యూనియన్ గట్టిగా పట్టుబట్టింది. ఈ అంశంపై మరోసారి ప్రత్యేకంగా చర్చలు నిర్వహించాలని ఇరు పక్షాలు నిర్ణయించినప్పటికీ, స్పష్టమైన నిర్ణయం వెలువడకపోవడంతో కార్మికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే సమ్మె కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. దీంతో మున్సిపల్ పారిశుద్ధ్య సేవలపై ప్రభావం పడే అవకాశం ఉందని కార్మిక వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ చర్చల్లో టీయూసీఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ట్రైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామ్ సింగ్, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సందీప్, మేనేజర్ శ్రీనివాస్ నాయని కృష్ణ భారతి, దుర్గా మహేష్, సదా, సంజీవ్, రాకం రవి, ఉమా సంధ్య పాల్గొన్నారు.




# రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి

## కోయగూడెం గని కార్మికుల బకాయిలపై ఆందోళన..

ఇల్లందు అర్బన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:



కోయగూడెం గనిలో మట్టి తొలగింపు పనులు నిర్వహిస్తున్న సంస్థ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలతో పాటు పది నెలలుగా జమ చేయని ఉద్యోగుల భవిష్యనిధి బకాయిలను వెంటనే చెల్లించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరుతూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు ప్రధాన అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ రసుద్దీన్, రాష్ట్ర నాయకుడు డి. ప్రసాద్ మాట్లాడుతూ, కార్మికులకు జూన్, జూలై నెలల వేతనాలు ఇప్పటికీ అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు యాజమాన్యానికి వినతిపత్రాలు సమర్పించినా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఉద్యోగుల జీతాల నుంచి భవిష్యనిధి పేరుతో కోత విధిస్తున్నప్పటికీ, ఆ మొత్తాలను సంబంధిత ఖాతాల్లో జమ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దీనిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. కార్మికుల శ్రమకు తగిన ప్రతిఫలం సమయానికి అందక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు, పది నెలల భవిష్యనిధి బకాయిలను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత సంస్థపై సింగరేణి యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు తోడేటి నాగేశ్వరరావు, ప్రాంతీయఅధ్యక్షుడుకొండపల్లిశ్రీనివాస్ పాల్గొన్నారు.

# లబ్దిదారుల ఇంటి వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కులు

ఇల్లందు, ఆగస్టు 4, ప్రభాతవార్త:



ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా అందేలా చర్యలు చేపడుతున్నామని, అర్హులైన ప్రతి కుటుంబానికి అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి ఇంటి వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామని తెలిపారు. మంగళవారం బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో అర్హులైన లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చుట్టూ తిరగకుండా నేరుగా ఇంటి వద్దకే చెక్కులు అందించడం ద్వారా వారి సమయం, ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. మామిడిగూడెం, కోమరారం, పోలారం, పోచారం తండా, మాణిక్యారం, రేపల్లెవాడ, చల్లసముద్రం, సుభాష్‌నగర్, పూబెల్లి గ్రామపంచాయతీల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము లబ్ధిదారులకు నేరుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, దిశ కమిటీ సభ్యురాలు బానోత్ శారద, సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షురాలు, బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు వాంకుడోత్ సతీష్, పోచారం తండా, మాణిక్యారం, పూబెల్లి, సుభాష్‌నగర్ సర్పంచులు వాంకుడోత్ భారతి శ్రీను, పూనెం స్వర్ణలత సంతోష్, మెచ్చా సాయమ్మ, వల్లాల మంగమ్మ, పోలారం ఉపసర్పంచ్ ధరావత్ చంద్రశేఖర్, నాయకులు కాకటి భార్గవ్, ధనుంజయ్, కల్తి పద్మ, చెన్నూరి శ్రీను, చెన్నూరి కృష్ణ, ధరావత్ తారాచంద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బ్లాక్ మనీ పేరుతో రూ.13లక్షల బురిడి

### నిందితుడిని అరెస్టు చేసిన పోలీస్‌లు

### వివరాలు తెలిపిన డిఎస్పీ సతీష్‌కుమార్




**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

బ్లాక్ మనీ పేరుతో అమాయకులను మోసం చేస్తున్న పత్తిపాటి ప్రేమ్ చందు అనే నిందితుడిని అశ్వారావుపేట పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిందితుడిని మీడియా ముందు హాజరుపర్చిన డిఎస్పీ సతీష్‌కుమార్ వివరాలు తెలిపారు. బ్లాక్ పేపర్లను ప్రత్యేక రసాయన ద్రావణంలో ముంచితే రూ.500 నోట్లుగా మారుతాయని నమ్మించి, రూ.11 లక్షలు తీసుకున్నట్లు, అనంతరం రసాయనాల కొనుగోలు పేరుతో మరో రూ.2 లక్షలు తీసుకుని మొత్తం రూ.13 లక్షలు అశ్వారావుపేటకు చెందిన మదుబాబు ను మోసం చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. నిందితుడు గతంలో కూడా నకిలీ కరెన్సీ, మోటార్ సైకిళ్ళ దొంగతనం ఇతర కేసుల్లో బాచుపల్లి, రామచంద్రపురం, కూకటపల్లి పోలీస్ స్టేషన్లలో నిందితుడిగా ఉండి జైలుకు వెళ్లి వచ్చినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడి వద్ద నుండి మోసానికి ఉపయోగించిన రూ.500 నోట్ల పరిమాణంలో కట్ చేసిన 20,000 బ్లాక్ పేపర్లు (20 కట్టలు) బ్లాక్ పేపర్లను నోట్లుగా మారుస్తామని చెప్పేందుకు ఉపయోగించిన రెండు రసాయన ద్రావణాల సీసాలు వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు: నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్న వస్తువులను సీజ్ చేసి, అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ తెలిపారు. బ్లాక్ మనీ, నకిలీ నోట్లు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పే వ్యక్తులను నమ్మవద్దని ఇటువంటి మోసాలకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐ నాగరాజు, ఎసఐ యయాతి రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## విశ్రాంత ఉద్యోగుల సంఘ మండల అద్యక్షునిగా పకీర్

**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర అశ్వారావుపేట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షునిగా ఎస్‌కె ఫకీర్ నియామకం కాబడ్డారు. బుధవారం జరిగిన మండల యనిట్ కార్యవర్గ సమావేశంలో పలు అంశాలను తీర్మానించారు. ప్రధానంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణం కొరకు రూ.5లక్షల ఆర్థిక సహాయం అందజేయుటకు అంగీకరించిన నేపథ్యంలో ముందుగా ఎమ్మెల్యే జారె సంఘం తరపున ధన్య వాదాలు తెలిపారు. అదే విధంగా యనిట్ గౌరవ అద్యక్షునిగా ఎస్‌కె ఫకీర్‌ను మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకు ఆమోదించారు. విశ్రాంత ఉద్యోగుల భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విశ్రాంత ఉద్యోగులు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గండుగులపల్లిలో డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం

**దమ్మపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫోన్ ద్వారా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులను వెంటనే అప్రమత్తం చేసి సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## జైల్‌భరోను విజయవంతం చేయాలి

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తితో ఈ నెల 10న జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని వినాయకపురం ప్రాజెక్ట్ పీహెచ్సీలో ఆశ వర్కర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రజలకు ఉపయోగపడే చట్టాలను ఒక్కొక్కటిగా రద్దు చేస్తూ ప్రశ్నించిన వారిపై నియంతృత్వ ధోరణి ప్రదర్శిస్తుందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను సవరించి లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చిందని, వ్యవసాయ రంగంలోని దిగుమతి సుంకాలను రద్దు ఫలితంగా ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రాజెక్టులో పీహెచ్సీల వైద్యాధికారి నందితకు, వినాయకపురం పీహెచ్సీలో హెచ్ వి దుర్గ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగమణి, వాణి, రత్న, శాంతి, వెంకాయమ్మ, సుజాత, శాంతి, ప్రియ తదితరులు పాల్గొన్నారు.



## కరపత్రాల ఆవిష్కరణ

**దమ్మపేట రూరల్ ఆగస్టు 4 ప్రభాతవార్త :**



ప్రపంచ ఆదివాసి దినోత్సవ కరపత్రాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి ఆధ్వర్యంలో ఆదివాసి నాయకులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కరపత్రాలు ఆవిష్కరింపజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి ఐక్యతను చాటాలని, తమ జాతి హక్కులను, చట్టాలను రక్షించడానికి బలమైన ఉద్యమం నిర్మించే దిశగా యువత అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సంస్కృతిక ర్యాలీ, అనంతరం నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు తెల్లం రామారావు దొర, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేశ్వరావు, ఆదివాసి యువ నాయకులు కాకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం

### కాకర్ల ప్రభుత్వ పారశాలకు ఫెన్సింగ్ ఏర్పాటు



**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 4:**

పరిధిలోని కాకర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గ్రామానికి చెందిన దాతలు సహకారం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. పాఠశాల ప్రాంగణ రక్షణ, విద్యార్థుల భద్రతను కాంక్షిస్తూ ఫెన్సింగ్ పోల్స్‌తో కూడిన జాలీ వాల్ ను ఏర్పాటు చేశారు. దివంగత చావా గౌరమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు, ఎక్సైజ్ సిఐ చావా నాగేశ్వరరావు రూ10,000లు, దివంగత కంచర్ల పురుషోత్తం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కంచర్ల శ్రీనివాసరావు రూ10,000లు ఆర్థిక సహాయాన్ని అందించారు. స్థానిక నాయకులు మిర్యాల రమేష్ ప్రత్యేక సహకారంతో ఈ ఫెన్సింగ్ నిర్మాణం విజయవంతంగా పూర్తయింది. విద్యార్థుల సంక్షేమం, పాఠశాల వసతుల మెరుగుదలకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన దాతలకు ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుడు పుల్లారావుతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారుల ప్రయోజనం కోసమే పనిచేస్తున్న కేంద్రం

**దమ్మపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని శ్రమజీవులను పట్టించుకోకుండా స్వదేశీ విదేశీ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. ఈనెల 10న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలోని పట్వారిగూడెం ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం ఆశ వర్కర్ల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కార్మిక చట్టాలు సవరించి లేబర్ కోడ్లు తీసుకురావడం వలన ఒకవైపు కంపెనీల లాభాలు పెరుగుతుంటే మరోవైపు కార్మికుడు తన కుటుంబాన్ని పోషించడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని అన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం రూ.42 వేలు ఇవ్వాలని, 8 గంటల పని దినం అమలు చేయాలని, కార్మిక రైతు వ్యతిరేక దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, ఈనెల 10న జరిగే ప్రభుత్వ కార్యాలయాల దిగ్బంధనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, సునీత, శ్రీలత, సరోజినీ, రాధ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణాల తనిఖీ

**దమ్మపేట రూరల్ ఆగస్టు 4 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని చౌక ధర దుకాణాలను దమ్మపేట ఇంచార్జ్ తహసిల్దార్ మద్దినేని మురళి మంగళవారం తనిఖీ చేశారు. దుకాణంలోని రేషన్ దారులను రేషన్ సక్రమంగా అందుతుందా లేదా అని ఆరా తీశారు. షాపులోని రేషన్ బియ్యాన్ని, రిజిస్టర్లను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న స్టాకు సరిగా ఉండటంతో తాహసిల్దార్ సంతృప్తి వ్యక్తం చేశారు.



# నీటి పన్నుల వసూళ్లపై మున్సిపాలిటీ ముట్టడించిన బీఆర్ఎస్

**మాన్యువల్ బిల్లులతో వసూళ్లపై తీవ్ర అభ్యంతరం**

**కౌన్సిల్ తీర్మానం లేకుండా పన్నులు వసూలు చేయొద్దు**

**బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం కౌన్సిలర్ల ధర్నా**

వైరా టౌన్ ఆగస్టు 4 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీలో మంచినీటి పన్నుల వసూళ్ల వ్యవహారం రాజకీయ దుమారానికి దారితీసింది. కౌన్సిల్‌లో ఎలాంటి తీర్మానం లేకుండానే మాన్యువల్ బిల్లుల ద్వారా నీటి పన్నులు వసూలు చేస్తున్నారంటూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కౌన్సిలర్లు, సిపిఐ కౌన్సిలర్, సిపిఎం కౌన్సిలర్ మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనకు సీపీఐ, సీపీఎం కౌన్సిలర్లు కూడా సంఘీభావం ప్రకటించి పాల్గొన్నారు. ధర్నాలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు కట్టా స్వరూపరాణి, తిరుపతి శివకుమారి, చిలక చిన్నకోటయ్య, మాదినేని సునీత, సిపిఎం కౌన్సిలర్ కిన్నెర కృష్ణ, సిపిఐ కౌన్సిలర్ నల్లమోతు శైలజతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ వెంటనే నీటి పన్నుల వసూళ్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కట్టా కృష్ణార్జునరావు, బాణాల వెంకటేశ్వరరావు, మరియు పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి చాలా కాలం నీటి పన్నులు వసూలు చేయకుండా ఉంచి, ఇప్పుడు మూడు సంవత్సరాలకు సంబంధించిన బిల్లులను ఒకేసారి ప్రజలపై మోపడం అన్యాయమని విమర్శించారు. ఇప్పటికే పెరిగిన జీవన వ్యయాలతో ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు ఈ నిర్ణయం మరింత భారంగా మారుతుందని అన్నారు. అంతేకాకుండా, పన్నుల వసూళ్ల ఆన్‌లైన్ విధానంలో కాకుండా మాన్యువల్ బిల్లుల ద్వారా జరపడం అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. ప్రజల నుంచి వసూలు చేసే ప్రతి రూపాయికి పూర్తి పారదర్శకత ఉండాలని, మాన్యువల్ రసీదుల ద్వారా వసూళ్లు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ నిర్ణయానికి మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం ఉందా? లేక అధికారులే స్వతంత్రంగా నిర్ణయం తీసుకున్నారా? అనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం మున్సిపల్ కమిషనర్‌తో నాయకులు చర్చించారు వినతి పత్రం అందజేశారు. ఈ అంశంపై త్వరలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, చట్టబద్ధంగా తీర్మానం తీసుకువచ్చేలా చర్యలు చేపడతామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. అప్పటి వరకు మాన్యువల్ బిల్లుల ద్వారా వసూళ్లను నిలిపివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, అప్పం సురేష్, బానోత్ సక్కుబాయి, మాదినేని దుర్గాప్రసాద్, నూకల వాసు, ఏదునూరి శ్రీను, మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆదూరి ప్రేమ్, పాసంగులపాటి శివ, బత్తులరాజు కొత్త నరసింహారావు, మాచర్ల శంకర్, కట్టా నాగేశ్వరరావు, వేముల శివకృష్ణ, వజినేపల్లి చక్రవర్తి, గుగులోతు బాలు వీరన్న, రేచర్ల సైదులు, ముదిగొండ పుల్లయ్య, వల్లెపు రాము తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల అభివృద్దే లక్ష్యంగా రేవంత్ రెడ్డి

వైరా టౌన్ ఆగస్టు 4 (ప్రభాతవార్త)



వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై పాలకవర్గం మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ కేంద్రంలోని వైరా మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా 45 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. మంజూరైన నిధులతో మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపడుతామని అన్నారు. మున్సిపల్ పాలకవర్గం మున్సిపాలిటీని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయాలని కోరారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం హయాంలో వైరా మున్సిపాలిటీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అప్పటి ప్రభుత్వంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు మొండి గోడలుగా మిగిలిపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ విద్యుత్ ఆర్ అండ్ బి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 9న ఐక్యంగా ఆదివాసీల దినోత్సవ వేడుకలు

.ఏన్కూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త



:రాజ్యాంగం కల్పించిన కులాలను కాపాడుకుందామని..ఆదివాసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందామని ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా నిర్వహించే కొత్తగూడెం జిల్లాలో జరుగు మహాసభకు ఆదివాసీలు ప్రజలు..యువత విద్యార్థులు..మహిళలు..ఉద్యోగులు..ప్రజాస్వామ్యవాదులు..వేంధావులు తండోప తం డాలుగా పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆదివాసీ తెగల సమన్వయ కర్త జాయింట్ యాక్షన్ కమి టీ చైర్మన్ చుంచు రామకృష్ణ పిలుపునిచ్చారు. .ప్రకృతి సంపదలపై ఆదివాసీలు హక్కులను పరిరక్షించుకుందామని..ఐదు షెడ్యూలు పిసా చట్టం..అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేద్దాం అంటూ చట్టం భూమి అడివి నీటిపై ఆదివాసీల హక్కులను కాలరాసే ప్రతి ప్రయత్నాన్ని ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకుందామని..ప్రపంచ ఆదివాసి దినోత్సవం విజయవంతం చేద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం జి ల్లాలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కొత్తగూడెం ఎక్స్ రోడ్ కొమరం భీమ్ విగ్రహం నుండి ప్రకాశం స్టేడియం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో కొమ్ము కోయ బృందం, గుస్సాడి బృందం.. ఖాళీ కోమ్ తుడుం బృందం.. నాయక పోడు లక్ష్మీ దేవర బృందం.. ఆడితి కళాకారుల బృందం తోపాటు ఆదివాసి రేలా పాటలతో స్టేడియం వద్దకు చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముక్తి వెంక టేశ్వర్లు, శ్రీరామగిరి సర్పంచ్ జారా సాంబయ్య, మేడేపల్లి సర్పంచ్ బండ్ల స్వాతి, గంగుల నాచారం సర్పంచ్ మాల్కం లక్ష్మి, రాజలింగాల సర్పంచ్ ధనసరి నవీన్, వాసం శ్రీకాంత్, ముక్తి లక్ష్మీనారాయణ, వాసం రామారావు, మల్కం శ్రీనివాస్, ఆరెం నాగేశ్వరరావు, మల్కం వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాంబాబు

కారేపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త



సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన తోటకూరి రాంబాబుకి వైరా కార్యాలయంలోజిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చరిత్ర పుస్తకం పై మాస్టర్ ట్రైనర్ గా తమ్మిశెట్టి

కారేపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చరిత్ర పుస్తకంపై రాష్ట్రస్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల హిస్టరీ లెక్చరర్ తమ్మిశెట్టి శ్రీనివాస్ ను మాస్టర్ ట్రైనర్ గా ఇంటర్మీడియట్ బోర్డు ఎంపిక చేసింది. మారిన చరిత్ర పుస్తకం సిలబస్ పై రాష్ట్రస్థాయిలో హిస్టరీ లెక్చరర్లకు తమ్మిశెట్టి శ్రీనివాస్ హైదరాబాద్ లోని ఇంటర్మీడియట్ బోర్డు లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వనున్నారు. తమ్మిశెట్టి శ్రీనివాస్ రాష్ట్రస్థాయి చరిత్ర టెస్ట్ బుక్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా కూడా కొనసాగుతున్నారు. జూనియర్ కళాశాల అధ్యాపకులు తమ్మిశెట్టి శ్రీనివాస్ మాస్టర్ ట్రైనీగా ఎంపిక అవడం కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి, అధ్యాపక బృందం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.




## 5 ఏళ్ల పోరాటానికి విజయం మురళికి మళ్లీ పోస్టింగ్!

కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:

సింగరేణి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ 2020లో విధుల నుంచి తొలగింపునకు గురైన ఎం. మురళి సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత మళ్లీ తన ఉద్యోగాన్ని సాధించారు. ఈ వ్యవహారం పై మురళి దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన తెలంగాణ హైకోర్టు.. అప్పటి కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్ ఇచ్చిన తొలగింపు ఉత్తర్వులను పక్కనపెట్టి మురళిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తీర్పునిచ్చింది. హైకోర్టు ఆదేశాల మేరకు కలెక్టర్ దివాకర్ టీఎస్ ఎం. మురళిని తిరిగి విధుల్లోకి తీసుకుంటూ గ్రామ పంచాయతీ జూనియర్ సెక్రటరీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఐదేళ్ల తర్వాత న్యాయం గెలిచి మళ్లీ విధుల్లో చేరుతుండటంతో మురళి ఆనందం వ్యక్తం చేశారు.

## పంచాయతీలో ఇరువురు మినహా సర్ ప్రక్రియ పూర్తి

కారేపల్లి ఆగస్టు 4ప్రభాతవార్త

పంచాయతీలో సర్ ప్రక్రియకు ఇరువురు మినహా ఆన్లైన్ నమోదు పూర్తయిందని సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు అన్నారు. పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కార్యదర్శులు అనూష వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించిన కార్యదర్శి అనూషను అభినందించారు. పంచాయితీలో మొత్తం ఓటర్లు: 876 మరణించిన వారు: 23 ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు (షిఫ్టెడ్): 56మొత్తం తొలగించిన ఓటర్లు (మరణం + షిఫ్టెడ్): 79మిగిలిన ఓటర్లు: 797ఆన్‌లైన్ పూర్తి చేసినవి: 795ఆన్‌లైన్ చేయాల్సినవి: 2 మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కుల కుమార్ చెరుకూరి రామారావు సామినేని తిరుపతి రావు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.



.ఏన్కూరు, ఆగస్టు 04, ప్రభాత వార్త

:కళ్యాణ లక్ష్మి..షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు వరం లాంటిదని శాసన సభ్యులు మా లోతు రాందాస్ నాయక్ అన్నారు ఏనుకూరులోని రైతు వేదిక భవనము నందు కళ్యాణి లక్ష్మి.. షాదీ ముబారక్..33 చెక్కులు..సీఎం ఆర్ ఎఫ్ 73 చెక్కులను లబ్ధి దారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాలలో వెలుగులు నింపేందుకు..కళ్యాణ లక్ష్మి..షాదీ ము బారక్ పథకాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆ తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో పారదర్శకత పాటిస్తూ.. నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. మహిళలు అన్నిరంగాలలో రాణిస్తే వారి కుటుంబం బాగుపడుతుం దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శేషగిరిరావు, మండల రెవెన్యూ ఆర్ ఐ శ్రీనివాసరావు, గ్రామ రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వ రరావు, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నా యక్, జిల్లా కార్యదర్శి తంబళ్ల సామేలు, ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, ఓబిసి మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, భూక్యా లాలూ నాయక్, ముక్తి వెంకటేశ్వర్లు, మాలోతు నరసింహారావు, బానోతు రామారావు, సక్రు నాయక్, సాయిని నాగయ్య, పూర్ణ కంటి మైసవరావు, చంద మామ నరసింహారావు, గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, బిఎల్ ఓలు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ జంతువుల వేట కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితుల అరెస్ట్

**కల్లూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త**




తల్లాడ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కల్లూరు సెక్షన్‌లో ఇటీవల అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి ఎలుగుబంటిని హతమార్చిన కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను అటవీ శాఖ అధికారులు సోమవారం మధ్యాహ్నం చాకచక్యంగా అరెస్టు చేశారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్టు చేసి సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం వారిని 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించిన విషయం విదితమే. ఈ కేసులో పరారీలో ఉన్న అజ్మీర కృష్ణ (కొత్తబోడు మల్లె గ్రామం) మరియు మంగళవారం ఉదయం వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం 11 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో ఖమ్మం జిల్లా కారాగారానికి తరలించారు. ఈ సందర్భంగా తల్లాడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి ఉమా మాట్లాడుతూ, అటవీ నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, అటవీ మరియు వన్యప్రాణి సంరక్షణ చట్టాల ప్రకారం నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అడవుల్లో అక్రమ వేట, విద్యుత్ తీగల ఏర్పాటు వంటి నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి. సురేష్ కుమార్, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, రమేష్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (కోర్టు డ్యూటీ), నక్క రమేష్, అజమ్ ఆలీ (ఫారెస్ట్ బీట్ ఆఫీసర్), తెనాలి శీను, తేజాద్ కృష్ణ, అంజద్ పాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు అల్పాహార పథకకం ప్రారంభం

**కల్లూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త**



కల్లూరు మండల ఎఎంసి చైర్మన్ భాగం.నీరజా చౌదరి, మండల విద్యాశాఖాధికారిణి పి. పద్మ మంగళవారం ఎంపిపిఎస్ కల్లూరు పాఠశాలలో విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిణి పి. పద్మ తో పాటు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్కా. రామారావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**పెనుబల్లి, ఆగష్టు 04, ప్రభాతవార్త**



ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం పెనుబల్లి మండలంలోని పెనుబల్లి అంగన్‌వాడీ కేంద్రం - 4 లో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పాపా అధ్యక్షత వహించారు. తల్లులు, గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపివో రతమ్మ , అంగన్‌వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ్మ, అంగన్‌వాడీ టీచర్ కృష్ణకుమారి , ఎఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలుగ్రామ పంచాయతీ సిబ్బంది, ఐ సి డి ఎస్ సిబ్బంది, పెనుబల్లి ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయులు సునీత, జయ సార్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం లారీ నీ పట్టుకున్న పోలీసులు

**సత్తుపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త**

రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీని సత్తుపల్లి పట్టణంలోని ఏం సూర్ రోడ్ లో మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. సత్తుపల్లి సిఐ తుమ్మలపల్లి శ్రీహరి పర్యవేక్షణలో ఎస్సై వీరప్రసాద్ సిబ్బందితో ఆంధ్ర రాష్ట్రంలోని తిరువూరు ప్రాంతం నుండి గ్రీన్ ఫీల్డ్ హైవేపై వస్తూ ఏంసూరు ఎగ్జిట్ వద్ద దిగి సత్తుపల్లి ప్రాంతం వైపు వస్తున్న ఈ బియ్యం లోడు లారీని పోలీసులు పట్టుకున్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని రేషన్ బియ్యంగా గుర్తించి ఈ లారీ లోడు చత్తీస్గడ్ వైపు వెళ్తున్నట్టుగా అదుపులోకి తీసుకున్న వ్యక్తి ద్వారా పోలీసులు లకు తెలుసుకున్నారు. లారీని స్వాధీనం చేసుకొని లారీలోని వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## ఎంపీపీఎస్ స్కూల్ ను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**కల్లూరు, ఆగష్టు 04, ప్రభాతవార్త**



కల్లూరు ఎంపీపీఎస్ స్కూల్ ను మంగళవారం అడిషనల్ కలెక్టర్ శ్రీజ మేడం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పద్మ, హెచ్ఎం వరక రామారావు , ఇన్స్ క్టర్ మెహరాజ్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు ప్రీ ప్రైమరీ పిల్లలు, ఆయా వేణి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు మనుగడ కోసం

# రాజీలేని పోరాటం ఫలించింది

### సత్తుపల్లిలో కార్మికులకు ఎఐటీయూసీ ఆధ్వర్యంలో తేనీటి విందు

**సత్తుపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త**



మణుగూరు పీకే-2 డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను 6.5 శాతం రెవెన్యూ షేర్‌తో సింగరేణి దక్కించుకోవడం గుర్తింపు సంఘం ఎఐటీయూసీ చేపట్టిన నిరంతర పోరాటాలు, ఉద్యమాలు, కార్మికుల ఐక్యతకు దక్కిన ఘన విజయమని సత్తుపల్లి ఏరియా ఎఐటీయూసీ కార్యదర్శి సముద్రాల సుధాకర్ అన్నారు. ఈ విజయాన్నిపురస్కరించుకుని సోమవారం సత్తుపల్లి ఏరియాలో కార్మికులకు ఎఐటీయూసీ ఆధ్వర్యంలో తేనీటివిందునిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మణుగూరు పీకే-2 డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ విషయంలో జెన్‌కోను వేలంపాట ప్రక్రియ నుంచి తప్పించాలని ఉద్యమం చేసిన ఏకైక కార్మిక సంఘం ఎఐటీయూసీయేనని పేర్కొన్నారు. సింగరేణి మాత్రమే వేలంపాటలో పాల్గొని బ్లాక్‌ను దక్కించుకోవాలని మొదటి నుంచే డిమాండ్ చేసిన సంఘంకూడాఎఐటీయూసీయేననితెలిపారు. మణుగూరు పీకే-2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్చేస్తూఎఐటీయూసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు, గనుల వద్ద ఆందోళనలు, వినతిపత్రాల సమర్పణ, నిరసన కార్యక్రమాలునిర్వహించామని, అవసరమైతే అరెస్టులను సైతం లెక్కచేయకుండా ఉద్యమాన్ని నిరంతరం కొనసాగించామని గుర్తు చేశారు. ఆ ఉద్యమాల ఫలితంగానే నేడు సింగరేణి వేలంలో పాల్గొని 6.5 శాతం రెవెన్యూ షేర్‌తో మణుగూరు పీకే-2 డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను దక్కించుకుందని సుధాకర్అన్నారు. ఈ విజయానికి సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖలు, ఎఐటీయూసీ చేపట్టిన ఉద్యమాలు కీలకంగా దోహదపడ్డాయని పేర్కొన్నారు. పీకే-2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణి మనుగడకుప్రాణాధారమని, వేలాది మంది కార్మికుల ఉపాధి, మణుగూరు ప్రాంత అభివృద్ధి, సింగరేణి సంస్థ భవిష్యత్తు ఈ బ్లాక్‌పైనే ఆధారపడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో మణుగూరు బ్లాక్‌ను జెన్‌కో పేరుతో వేలంలో ప్రవేశపెట్టి, చివరకు ప్రైవేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలను ఎఐటీయూసీ తీవ్రంగా ప్రతిఘటించిందన్నారు. "జెన్‌కో కాదు..సింగరేణికే మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ కేటాయించాలి" అనే నినాదంతో సాగిన ఎఐటీయూసీ ఉద్యమం చివరకువిజయవంతమైందని, ఇది కార్మికుల ఐక్యత సాధించిన చారిత్రాత్మక విజయమని సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుదారబీమయ్య, సహాయ కార్యదర్శి భరణి, పిట్ కార్యదర్శి ఉపేంద్రచారి, నాయకులు వినయ్ కుమార్, భద్రు, బాలసుబ్రమణ్యం, బి. సుధాకర్, మధుకుమార్, యాకూబ్ పాషా, ఈ. సుధాకర్, ప్రేమ్‌కుమార్, క్రాంతికుమార్, చావా కృష్ణ, శేఖర్, పరమేశ్, ఐలయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో నాణ్యతలో రాజీ పడేది లేదు

**కల్లూరు, ఆగష్టు 04, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో నాణ్యతలో రాజీ పడేది లేదని కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ అన్నారు. సోమవారం రాత్రి భారీ వర్షం కు ప్రభావితం అయిన ప్రాంతాలను మంగళవారం కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోటేశ్వరి కృష్ణారెడ్డి, బొల్లెం ఉపేందర్, వాసు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతీ ఇంటా ఇంకుడు గుంత ఉండాల్సిందే

**నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

ప్రతీ ఇంటా ఇంకుడు గుంత ఉండాల్సిందేనని, ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. మంగళవారం ఆజయ్ తండా, తిరుమలాపురం, బుద్దారం గ్రామ పంచాయతీలలో ఆయన పర్యటించారు. ప్రజలకు ఇంకుడు గుంతల పై అవగాహన కల్పించారు. నూతనంగా నిర్మించనున్న గ్రామ సమాఖ్య భవనాల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ రానున్న కాలంలో నీటి సమస్య తీవ్రంగా ఉండనున్నట్లు తెలిపారు. ఆ సమస్యను ఎదుర్కొనేందుకు జలసిరి కార్యక్రమంను చేపట్టినట్లు ఆయన చెప్పారు. మండలం లో 2,368 మంది ఐదు ఎకరాల లోపు రైతులు



గుర్తించినట్లు తెలిపారు. వీరిలో అర్హత కలిగిన వారికి పంట కుంటలను మంజూరు చేస్తామని చెప్పారు. అదే విధంగా మండల వ్యాప్తంగా 1630 మంది వ్యక్తిగత ఇంకుడు గుంతలు అవసరమని గుర్తించామని చెప్పారు. కమ్యూనిటీ ఇంకుడు గుంతలను 109 చోట్ల, డ్రెయినేజీ ముగింపు దగ్గర ఇంకుడు గుంతలకు 44 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో సర్వే పూర్తి చేసిన తరువాత రైతుల నుంచి అంగీకార పత్రాలను తీసుకోవాలని ఆయన చెప్పారు. రానున్న వేసవి కాలంను దృష్టిలో ఉంచుకుని జలసిరి పథకంలో నీటిని ఒడిసిపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. అదే విధంగా గ్రామ సమాఖ్య భవనాలను శరవేగంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు తేజావత్ శివాజీ, కమదన ప్రవీణ్, రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, మేళ్లచెరువు సత్యం, నేలకొండపల్లి పిఏసిఎస్ సొసైటీ మాజీ చైర్మన్ ఆరెకట్ల గురవయ్య, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు యం.వెంకటేశ్వర్లు, బైరం దినేష్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడాలి

**నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పోరాడాలని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. కేంద్రం బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై సిపిఐ పార్టీ ఖబడలావ్ జరూరీ హై - మార్పు కావాలిఖ అనే నినాదంతో చేపడుతున్న విస్తృత నిరసన ప్రచార కార్యక్రమ పాదయాత్రల పోస్టరను మంగళవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో నిత్యావసర



వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం లోను, కార్మికుల సత్వర హక్కులను పరిరక్షించడం లోను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ నిరంకుశ, ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా ఆగస్టు 6 నుండి 14 వరకు మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా చైతన్య పాదయాత్రలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే, సెప్టెంబర్ 1న నిర్వహించే ఖచలో ఢిల్లీఖ కార్యక్రమాన్ని సిపిఐ పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ కౌన్సిల్ సభ్యులు కాశబోయన అయోధ్య, నాయకులు అనంతు పుల్లయ్య, వాసంశెట్టి వేంకటేశ్వర్లు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 10న జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

**తిరుమలాయపాలెం ప్రభాతవార్త ఆగస్టు 4**

తిరుమలాయపాలెం మండలంలో సిపిఎం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం పిండిప్రోలు గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త అధ్యక్షతన నిర్వహించడంజరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మికులు, కర్షకులు వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా దేశంలో మోడీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయకుండా నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చి కార్మిక చట్టాలను కాలరాస్తుందని వాటిని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ రైతు



వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని, కార్మికులు రైతులు, వ్యవసాయ కూలీల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకంగా నిరసిస్తూ ఆగస్టు 10 న తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జైల్ బరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూలీలు కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వాడవాడనా వీధి వీధిలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొడ్డలింగస్వామి సర్పంచి కామల్ల సువార్త సర్పంచి ఆరేంపుల వినోద ఇస్లావత్ హుస్సేన్ నాయక్ కొమ్ము నాగేశ్వరరావు జాల ఉమేష్ గంటల రాము వెంకన్న మహేష్ ముత్తయ్య కామల్ల వీరభద్రం మధు సీపీఎం మండల నాయకులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు ఆరోగ్య భరోసా ఇస్తున్న ప్రభుత్వ వైద్యులు

**తిరుమలాయపాలెం ప్రభాతవార్త ఆగస్టు 4**

తిరుమలాయపాలెంమండల కేంద్రంలోని స్థానిక ఏరియా ఆస్పత్రి గ్రామీణ ప్రాంతాల నిరుపేదలకు ఆరోగ్య భరోసాగా నిలుస్తోంది. జనరల్ సర్జన్ డా. ఇసంపల్లి వెంకటేశ్వర్లు (ఎం.ఎస్.) మంగళవారం రెండు శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. బచ్చోడు గ్రామానికి చెందిన అప్పుల వీరమల్లుకు హైడ్రోసిల్ ఆపరేషన్ చేయగా, మరో వ్యక్తి నవీన్‌కి ఎడమ పాదంలో ఏర్పడిన గాయం కారణంగా దెబ్బతిన్న కణజాలాన్ని తొలగించి తొడ వద్ద ఉన్న చర్మం తీసి పాదం మీద వేసి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు .మెడికల్ సూపరింటెండెంట్,సీనియర్ గైనకాలజిస్టు డా.కృప ఉష్శ్రీ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రి సాధారణ ప్రసవాలు,సిజేరియన్స్, ప్రసవాలతో పాటు క్లిష్టమైన శస్త్రచికిత్సలు,షుగర్ వ్యాధి, సీజనల్ వ్యాధులు,పాము, తేలు, కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో గ్రామీణ ప్రజలకు అండగా నిలుస్తూ



.నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ పేద, సామాన్య ప్రజలకు ఆరోగ్య భరోసా కేంద్రంగా గుర్తింపు పొందుతోందని డాక్టర్ కృపా ఉష్శ్రీ అన్నారు అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .




# ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలను ప్రభుత్వము వెంటనే పరిష్కరించాలి

**నేలకొండపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త:**

ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలను ప్రభుత్వము వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమైనారు. ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం,విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిం చారు. విద్యా శాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు క్రమక్రమంగా మూతపడుతున్నాయని ,పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తున్నామని ఘనంగా ప్రకటించినప్పటికీ కేవలం యుకెజి కే పరిమితం చేశారని, ప్రీప్రైమరీ తరగతులను మధ్యాహ్నం 12 గంటల వరకే నడపాలన్నారు, కానీ అందుకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆగస్టు 15 లోగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని , ఆగస్టు 7న నల్ల బ్యాడ్జీలతో పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నిరసనలు, ఆనాటి నుండి పిఆర్సీ ప్రకటించేదాకా ప్రతిరోజూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని చెప్పారు. 12,13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, తహసీల్దార్లకు మెమోరాండంలు, 19 నాడు జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలని, 29న హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రామారావు, పి.గోవిందరావు మండల సబ్ కమిటీ సభ్యులు ప్రధానోపాధ్యాయులు టి. కమలాకర్, రవి, గణేష్, భాగ్యలక్ష్మి, చీనా వెంకన్న, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# 6వ తేదీ నుండి దోస్త్ రెండో విడత ప్రవేశాలు

**నేలకొండపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త;**

దోస్త్ ద్వారా డిగ్రీలో చేరేందుకు ప్రత్యేక రెండో విడత ప్రవేశాలు ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ప్రత్యేక రెండో విడతతో పాటు కళాశాలల్లో కోర్సులు మారేందుకు ఇంట్రా కాలేజ్ (రెండో విడత) షెడ్యూల్ ను కూడా జారీ చేశారన్నారు. ఇప్పటికే మూడు విడతలు, ప్రత్యేక ఒకటో విడత ద్వారా ప్రవేశాలు ముగిశాయన్నారు. ఈనెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు రూ.400 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 6వ తేదీ నుంచి12 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు చేయవచ్చన్నారు. వీరికి ఈనెల 14వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. అదే విధంగా 14వ తేదీ నుంచి 18 వరకు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలన్నారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేసినవారు కళాశాలలకు వెళ్లి 17, 18 తేదీలలో రిపోర్ట్ చేయాలని చెప్పారు. కళాశాలలో చేరిన విద్యార్థులు కోర్సులు మారేందుకు ఇంట్రా కాలేజ్ కింద వెబ్ ఆప్షన్ల నమోదు 20, 21 తేదీలలో పెట్టుకుంటే 22వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# రైతులు పాడి పశువులకు సంక్రమించు సీజనల్ వ్యాదులపట్ల అప్రమత్తంగా ఉండాలి.

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగస్టు 04**

మండల పరిధిలోని సుబ్లేడు ప్రాథమిక పశువైద్యశాల క్రింద ఉన్నటువంటి కాకరవాయి , బచ్చోడు , బీరోలు సబ్ సెంటర్లలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంతాల రైతులు పాడి పశువులకు వర్షాకాలంలో సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సుబ్లేడు ప్రాథమిక పశు వైద్యాధికారి షేక్ జానీ మియా రైతులకు తెలియజేశారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల వలన పశువులకు గాలికుంటు వ్యాధి, దగ్గు, జలుబు , జ్వరం మొదలగున వ్యాధులు సంక్రమించే అవకాశం నూటికి నూరు శాతం ఉన్నందున రైతులు పాడిపశువులను మురుగునీటి ప్రాంతాలకు దూరంగా ఉంచాలని తెలియజేశారు. అదేవిధంగా వ్యాధి సోకిన పశువులకు మీ మీ గ్రామాలకి వస్తున్న గోపాల మిత్రలకు గాని మా వైద్యశాలకు గాని పశువులను తీసుకుని వచ్చి వైద్య సేవలు చేయించుకోగలరని తెలిపారు. పశు వైద్యశాలలో లేగదుడలకు నట్టల నివారణ కొరకు, గాలికుంటు వ్యాధికి, విష జ్వరాలకి సరిపడా మందులు నిల్వ ఉన్నాయని పాడిపశువులు గల ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు

# పుష్కరాల లక్ష్యంగా ఆలయ పనులు పూర్తి చేయాలి




**ప్రాచీనతకు భంగం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి**

**భక్తులకు మెరుగైన దర్శన, మౌలిక సదుపాయాలే ప్రభుత్వ లక్ష్యం**

**-ఉత్తర ద్వార దర్శనం పనులు ముక్కోటి ఏకాదశి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అంకిత్ ఆదేశం**

**భద్రాచలం, ఆగస్టు 4 (ప్రభాతవార్త):**
వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో చేపడుతున్న పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి ఆలయంలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఉత్తర ద్వార దర్శనం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ముక్కోటి ఏకాదశి నాటికి వాటిని తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బంది, యంత్రాలను వినియోగించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆలయం చుట్టూ తూర్పు, దక్షి ణ, పడమర వైపులా కొనసాగుతున్న నిర్మాణాలను పరిశీలిస్తూ ఆలయ ప్రాచీనతకు భంగం కలగకుండా నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఆలయం నుంచి గోదావరి ఘాట్ వరకు కాలినడకన పరిశీలించిన కలెక్టర్, రోడ్డు విస్తరణ, పాదచారుల మార్గాలు, పారిశుద్ధం, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వెలుగులు, ట్రాఫిక్ నిర్వహణ, సూచిక బోర్డులు తదితర సదుపాయాలను పుష్కరాల నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. చిత్రకూట మండపం వద్ద పురాతన రాతి స్తంభాల తొలగింపు పనులను పరిశీలించిన కలెక్టర్, వారసత్వ సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా శాస్త్రీయ పద్ధతిలో పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్‌కు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాల నాటికి ఆలయ అభివృద్ధి పనులను పూర్తిచేసే లక్ష్యంతో సమన్వయంతో చర్యలు చేపడుతోందన్నారు. పనుల పర్యవేక్షణ కోసం ఆర్ అండ్ బి శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు విశాలమైన దర్శన సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.



## ఈవీఎం గోడౌన్ భద్రతపై కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

**కొత్తగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త**
కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఈవీఎంల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ ప్రతి నెలా గోడౌన్‌ను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత కీలకమని పేర్కొంటూ అన్ని భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌తో పాటు సీసీ కెమెరా నియంత్రణ గదిని పరిశీలించారు. కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థ, విద్యుత్ బ్యాకప్ ఏర్పాట్లను తనిఖీ చేసి, గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ ఉండకూడదని సూచించారు. భద్రతా సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను గోడౌన్‌లోకి అనుమతించరాదని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్షకా తిరంగా పోస్టర్ ఆవిష్కరపాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 4 ప్రభాతవార్త**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు కార్యాలయంలో "సురక్ష కా తిరంగా - సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన ప్రచార పోస్టర్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆవిష్కరించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య మాసం సందర్భంగా ఆగస్టు నెలంతా జిల్లావ్యాప్తంగా సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. స్టాక్ ఇన్వెస్ట్మెంట్, బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎస్పీ, "ఆగు - ఆలోచించు - నిజం నిర్ధారించు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సైబర్ సెల్ సీఐ జితేందర్, ఎస్‌బీ-2 ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, సైబర్ సెల్ ఎస్ఐ జుబేదా బేగం తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహిద్దాం

**-అన్ని ఆదివాసి సంఘాలు కలిసికట్టుగా ముందుకు రావాలి : ఐటీడీఏ పీవో పిలుపు**

**భద్రాచలం, ఆగస్టు 4 (ప్రభాతవార్త):**
భారతదేశంలోని అన్ని ఐటీడీఏల్లో భద్రాచలం ఐటీడీఏకు ప్రత్యేక గుర్తింపు ఉన్నందున ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గత ఏడాదికంటే మరింత వైభవంగా నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ ఆదివాసి సంఘాల నాయకులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, మహనీయులకు నివాళులు, భారీ ర్యాలీ, ప్రముఖుల ప్రసంగాలు, గిరిజన కళారూపాల ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. ఆదివాసి నాయకుల సూచనల మేరకు సభ ప్రారంభానికి ముందు సంప్రదాయ పూజలు నిర్వహించడం, ఖమ్మం జిల్లాలోనూ కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం, పాల్గొనే ప్రజలకు భోజనం, తాగునీరు, ఇతర సౌకర్యాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం వాలంటీర్లను నియమించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపడతామని చెప్పారు. ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీఈ ట్రైబల్ వెల్ఫేర్ విజయ్ కుమార్, టీఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణతో పాటు ఆదివాసి సంఘాల నాయకులు రమణయ్య, గుండు శరత్, చినబాబు దొర, మురళి, రమేష్, జగ్గా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశావాహుల ఆశల కొలువు

**కోఆప్షన్ సభ్యుల ఎన్నికపై ఎదురుచూపు**

**మున్సిపాలిటీలో గడువు తీరినా జరగని ఎన్నిక**

**మధిర ఆగస్టు 4 ప్రభాతవార్త**
మున్సిపాలిటీ ఎన్నికలు ముగిసి ఆరు నెలలు కావస్తున్నా మధిర మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యుల నియామకంపై ఉలుకు పలుకు లేని పరిస్థితి. మున్సిపల్ ఆక్ట్ ప్రకారం ఎన్నికలు పూర్తయి పాలకవర్గం కొలువుతీరిన నెలరోజుల నుండి వంద రోజులలోపు కోఆప్షన్ సభ్యుల నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది రాజ్యాంగ పరిధిలో నిర్వహించాల్సిన ఈ ప్రక్రియపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంబంధిత ఆదేశాలతో నాలుగు నెలల క్రితమే నియమకాన్ని నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించడం గమనార్హం. మధిర మున్సిపాలిటీ పరిధిలో ఈ ప్రక్రియలు నిర్వహించేందుకు గాను నోటిఫికేషన్ విడుదలకు సంబంధించి ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడంపై ఆశావాహులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు సంబంధించి కౌన్సిలర్లతో పాటు నలుగురు కోఆప్షన్ సభ్యులుగా నియమించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. ఈ నలుగురు సభ్యులలో రెండు మైనార్టీ కేటగిరీలలో ముస్లిం క్రిస్టియన్ బుద్ధిష్టులు పార్టీలు ఇతర మైనార్టీ వర్గాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. మిగిలిన రెండు స్థానాల్లో ఇతరులకు అనగా గతంలో సర్పంచులుగా వార్డు సభ్యులుగా కౌన్సిలర్లుగా మున్సిపల్ చైర్ పర్సన్‌గా పనిచేసిన వారికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. స్వతంత్రత కు అవకాశం ఇవ్వాల్సిన ఈ కోఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియలో పరోక్షంగా ప్రత్యక్షంగా అధికార పార్టీకి చెందిన వారే నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఎంపిక అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మధిర మున్సిపాలిటీలో నాలుగు స్థానాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షం టిడిపి



మరో మిత్రపక్షం గా వ్యవహరించినట్లుగా కొనసాగుతున్న సిపిఐ తమకు కో ఆప్షన్ స్థానాల్లో అవకాశం ఉంటుందని ఆశిస్తుండగా, మైనార్టీ విభాగంలో రెండు స్థానాలతో పాటు మిగిలిన రెండు స్థానాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ కి చెందిన వారికే అవకాశం కల్పించే దిశగా చర్చ కొనసాగుతున్నదని తెలుస్తోంది. ఇప్పటికే మధిర మునిసిపాలిటీ లో పాలకవర్గానికి సమాంతరంగా అభివృద్ధి కమిటీ పేరుతో నిర్ణయాధికారాలు కొనసాగుతున్న పరిస్థితిపై రాజకీయ పక్షాల నుండి విమర్శలు వెలువెత్తుతున్న క్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎంపికపై ఈ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్న క్రమంలో నియామక ప్రక్రియను వాయిదా వేస్తూ వస్తున్నట్లు సమాచారం. అయితే మున్సిపల్ ఎన్నికల నిబంధన నియమావళి తో పాటు రాజ్యాంగ ప్రక్రియ మేరకు తప్పనిసరిగా నిర్ణీత గడువులో కో ఆప్షన్ సభ్యుల నియామకం పూర్తి చేయాల్సి ఉన్న నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులకు ఈ అంశంపై దృష్టి సారించాలని ఆశావాహులు కోరుతున్నారు.

# అగ్రికల్చర్ ఎమర్జెన్సీ ప్లాన్-2026కు కేంద్రనోడల్ అధికారి ప్రశంసలు

## - వ్యవసాయంలో మైక్రో ప్లానింగ్ లక్ష్యాలు సాధించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**





ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన (పీఎండీడీకెవై) అమలులో ప్రతీగ్రామం, ప్రతి మండలానికి ప్రత్యేక సూక్ష్మప్రణాళిక (మైక్రో ప్లానింగ్) రూపొందించి, ఆరు సంవత్సరాల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని కేంద్ర ఆర్థిక వ్యవహారాలశాఖ జాయింట్ సెక్రటరీ, పీఎం ధన్ ధాన్య కృషియోజన కేంద్ర నోడల్ అధికారి బల్దేవ్ పురుషార్థ అధికారులకు



సూచించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో వ్యవసాయం, నీటి వనరులు, పంటలవిధానం, మార్కెటింగ్, అనుబంధరంగాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ వ్యవసాయ ఉత్పాదకత, తక్కువ పంటల సాంద్రత, వ్యవసాయ రుణాల ప్రవాహం వంటి ప్రమాణాల ఆధారంగా జనగామ జిల్లా ఈ పథకానికి ఎంపికైందని తెలిపారు. జిల్లాలో 1.99లక్షల మంది రైతులు ఉండగా, 1.55లక్షల మంది రైతులు రైతు రిజిస్ట్రీలో నమోదయ్యారని, 1.01లక్షల కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రూ.1,469 కోట్ల రుణాలు అందుతున్నాయని వివరించారు. జిల్లాలో 8,624మంది పాలఉత్పత్తిదారులు రోజుకు 35,500 లీటర్ల పాలను ఉత్పత్తి చేస్తున్నారని, 7,888 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందన్నారు. మహిళా స్వయంసహాయక సంఘాల ఆధ్వర్యంలో 62మహిళాశక్తి రైతుసేవా కేంద్రాలను ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే తొలి జిల్లాగా నిలిచామని తెలిపారు.

**-మహిళా రైతుసేవాకేంద్రాల పనితీరును ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తీసుకెళ్లాలి..:**

జిల్లా కలెక్టర్ రూపొందించిన "తెలంగాణ అగ్రికల్చర్ ఎమర్జెన్సీ అండ్ ఆల్టర్నేటివ్ యాక్షన్ ప్లాన్-2026" పుస్తకాన్ని కేంద్రనోడల్ అధికారి ప్రత్యేకంగా అభినందించారు. ఎల్‌నీనో వంటి వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి రైతులకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అందించే ఈ ప్రయత్నం ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. అలాగే మహిళా రైతుసేవా కేంద్రాల పనితీరును కొనియాడుతూ వాటి అమలు విధానాన్ని డాక్యుమెంటేషన్‌చేసి ఇతరరాష్ట్రాలకు ఆదర్శంగా తీసుకెళ్లాలని సూచించారు. పంటలసాగు నేలస్వభావం, వాతావరణం, నీటిలభ్యత, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఉండాలని, పంటల వైవిధ్యీకరణ, నీటివనరుల సమర్థవినియోగం, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, నీటిపారుదల తదితర శాఖల సమన్వయంతో పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలని బల్దేవ్ పురుషార్థ సూచించారు. రైతుల ఆదాయాన్ని పెంచే వినూత్న కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీపీఓ అంబికా సోనీ, డీఆర్డీఓ భాస్కర్, ఏపీడీ నూరుద్దీన్, డీవీహెచ్‌ఓ మురళీధర్ రావు, మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రమ్య, సీపీఓ చినకోట్యా నాయక్, ఎల్డీఎం ప్రతిభ, చేనేత, జౌళి శాఖ అధికారి బాబు, సర్వే ల్యాండ్స్ ఏడీ మన్యంకొండ, నీటి పారుదల శాఖ ఎస్ఈ సీతారాం, ఇతర సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఎంఏఓలు, ఉద్యానవన శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పని చేయాలి..



**కొణిజర్ల ఆగస్టు 4 ప్రభాత వార్త:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తాతా సుధాకర్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. తనికెళ్ళ గ్రామంలో టీడీప నేత తుప్పతి రామలక్ష్మణుడి సంతాప సభ మంగళవారం జరిగింది. తొలుత స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసిన వాళ్ళులు అర్పించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేయటం ద్వారా పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొల్లం రామారావు కడదాస్ రామారావు తుప్పతి బీరయ్య సీతమ్మ స్టాలిన్ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ద్వారా వ్యాధులకు దూరం



**కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

పరిసరాల పరిశుభ్రతను పా టించడం ద్వారా వ్యాధుల కు దూరంగా ఉండవచ్చు నని మండల వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి అన్నారు. కా మేపల్లి మండలం కొమ్మినేప ల్లి రైతు వేదికలో మంగళ వారం నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సి న జాగ్రత్తలు, నివారణ చర్యలు, పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్లన కలిగే ప్రయోజనాలపై ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అంటువ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలను తీసుకోవాలని కోరారు. అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిం చి అప్రమత్తం చేయాలన్నా రు. తల్లిపాల ప్రాధాన్యతను తల్లులకు వివరించి చైతన్య పరచాలని కోరారు. ఈ స మావేశంలో ఐసిడిఎస్ సిడిపిఓ కె.ఉమ, హెల్త్ సూపర్వైజర్ లు శ్రీకాంత్, రాధాకృష్ణ, లక్ష్మి, అంగన్వాడీ సూపర్వైజర్ లు, అంగన్వాడీ టీచర్ లు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## ఆదివాసి విద్యార్థికి రూ.10 వేల ఆర్థిక సహాయం

**పినపాక ప్రభాతవార్త**

మండల పరిధిలోని అమరారం గ్రామానికి చెందిన ఆదివాసి విద్యార్థి



పూనెం రాకేష్‌కు ఆదివాసి విద్యానేస్తం ఆధ్వర్యంలో 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. శంకరయ్య-కమల దంపతుల కుమారుడైన రాకేష్, ప్రతిష్టాత్మకమైన జార్ఖండ్‌లోని ఎన్ఐటి జంషెడ్‌పూర్లో ఎంఎస్సీ కెమిస్ట్రీ కోర్సులో ప్రవేశం పొందడం సందర్భంగా ఈ సహాయం అందించారు. విద్యార్థి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఉన్నత విద్యకు చేయూతగా ఈ మొత్తాన్ని అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దనసరి నరసింహమూర్తి (అడ్వకేట్), కొమరం శ్రీను, బిజ్జా అనిల్, సుతారి కృష్ణసాగర్, వజ్జ రమేష్ ఆర్థిక సహకారం అందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని, ప్రతిభావంతులైన ఆదివాసి విద్యార్థుల ఉన్నత విద్యకు సమాజం మరింతగా అండగా నిలవాలని ఆదివాసి విద్యానేస్తం ప్రతినిధులు కోరారు. విద్యకు అందించిన ప్రతి చేయూత సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ

**జనగామ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలోని గణేష్‌వాడలో తల్లిపాల వారోత్సవాలపై మంగళవారం ఘనంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో బాలింతలు, గర్భిణీస్త్రీలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో స్వరూప మాట్లాడుతూ ముర్రుపాలు ఎంతో అమూల్యమైనవని, అందుకే బిడ్డపుట్టగానే తల్లులు ముందుగా బిడ్డకు ముర్రుపాలు పట్టాలని వివరించారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## జనగామలో విద్యార్థిని ఆత్మహత్య

**జనగామ, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలోని గిర్నిగడ్డ, లక్ష్మీబాయి కుంట ప్రాంతానికి చెందిన మేడే పూజ (19)అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. మేడే పూజ సిద్ధిపేటలోని సురభి కళాశాలలో బీఎస్సీ ఎంఎల్టీ చదువుతోంది. అనారోగ్య కారణాలతో వారంరోజుల క్రితం స్వగ్రామమైన జనగామలోని తన ఇంటికి వచ్చిందని, సోమవారం మధ్యాహ్నం సుమారు 3గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి, ఇంటి సమీపంలోని ఓ పాత ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలంలో లభ్యమైన సూసైడ్ నోట్‌లో తన మరణానికి ఎవరూ కారణం కాదని పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ నరసయ్య తెలిపారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు అన్నికోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కాగా, మంగళవారం ఉదయం విద్యార్థిని పూజపై మిస్సింగ్ కేసు కూడా నమోదైనట్లు పోలీసులు తెలిపారు.

## సీతారాంపురంలో మద్యపాన నిషేదంపై ఏకగ్రీవ తీర్మానం

**దేవరుప్పుల, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామంలో మద్యపాన నిషేధంపై గ్రామపంచాయతీ పాలకవర్గం మంగళవారం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బస్వ ఎలేంద్ర, ఉపసర్పంచ్ కుమార్, వార్డు సభ్యులు కలిసి జీపీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించి మద్యపానం విక్రయాలపై నిషేధం విధించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏలేంద్ర మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా నిర్వహించడంవల్ల అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. గ్రామ అభివృద్ధి, కుటుంబ సంక్షేమం, మహిళల భద్రత, యువత భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆమె వెల్లడించారు. ఈ నిర్ణయానికి సహకరించిన పాలకవర్గ సభ్యులతో పాటు, రాజకీయాలకతీతంగా ముందుకు వచ్చిన అన్నిపార్టీల నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నేటి నుంచి బెల్ట్ షాపుల నిర్వాహకులు విక్రయాలు మానుకోవాలని, గ్రామపంచాయతీ పాలకవర్గానికి సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బస్వ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు బస్వ సోమయ్య, బిజెపి నాయకులు బసవ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామికి అష్టదళ పాదపద్మారాధన పూజ

**చిల్పూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

చిల్పూర్‌లో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకొని స్వామివారికి అత్యంత వైభవం గా అష్టదళ పాద పద్మారాధన పూజను బంగారుపద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు -కిరణ్మయి దంపతులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.